APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

| ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం 23 జనవరి 2026 | సంపుటి : 17 సంచిక : 138 | పేజీలు : 12 వెల : 5/- |
|---|---|---|---|

# నేడు 11 గంటలకు

## సిట్ ఎదుట హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు పిలిచిన సిట్ అధికారులు



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని

మిగతా 2వ పేజీలో...



# ముఖ్యమంత్రివా? సైబర్ నేరగానివా?

- సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు మాటల దాడి..
- బొగ్గు కుంభకోణంలో నుంచి బయటపడే ఎత్తుగడలు
- నీ బావమరిదికి సాయం చేయలేదా అంటూ ప్రశ్నలు..
- హామీలపై నిలదీస్తే సిట్ నోటీసులతో డ్రామాలు
- సమాధానం చెప్పేదాకా ప్రశ్నిస్తామనిసీఎం రేవంత్‌కు హరీశ్‌రావు హెచ్చరిక

**హైదరాబాద్ - నీలగిరివార్త :** మెదక్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రజలు ప్రశ్నిస్తున్నారని డైవర్షన్ టాక్టిక్స్ చేస్తున్నాడు. నిన్న నాకు నోటీసులు ఇచ్చిండు.. నేడు కేటీఆర్‌కు ఇచ్చిండన్నారు. కేటీఆర్ ఒకవైపు నుంచి నిలదీస్తుండు.. ఇంకోవైపు నుంచి నేను అడుగుతనే ఉన్నా. సమాధానాల్లేవ్?.. నీ బొగ్గు కుంభకోణంలో నీ బావమరిదికే నువ్వు సాయం చేసినవ్? నీ సంగతి ఏందంటే.. దాని మీద సమాధానం లేదు. సిట్ నోటీసులు పంపుతుండు. భయపడుతమనుకుంటున్నవా..? నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డా నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామని హరీశ్ రావు స్పష్టం చేశారు. మహాలక్ష్మి ఇచ్చే దాకా అడుగుతాం. రైతు రుణమాఫీ అడుగుతాం. నువ్వు అవ్వా తాతలకు రూ.4 వేలు ఇచ్చేదాకా అడుగుతం. నువ్వు తులం బంగారం ఇచ్చే దాకా అడుగుతనే ఉంటం. ఎస్సీ, ఎస్టీ,

మిగతా 2వ పేజీలో...



## ట్రంప్ శాంతి ప్రతిపాదన

- బోర్డ్ ఆఫ్ పీస్ పత్రంపై సంతకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం దావోస్‌లో ఇతర వ్యవస్థాపక సభ్యులతో కలిసి 'బోర్డ్ ఆఫ్ పీస్' పత్రాలపై సంతకం చేశారు. ఈ బోర్డ్ ఆఫ్ పీస్ అంతర్జాతీయ సంఘర్షణలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసింది.

2లో



## గద్దర్ అవార్డులు

- తెలుగు ఇండస్ట్రీ నుంచి దరఖాస్తులకు ఆహ్వానం
- ఫిబ్రవరి 3 వరకు గడువు

2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది.

2లో



## గ్రూప్-1పై తీర్పు వాయిదా

- వచ్చే నెల 5న ఫైనల్ జడ్జిమెంట్
- వెల్లడించిన తెలంగాణ హైకోర్టు

గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు హైకోర్టు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది.

2లో

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

- నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ
- ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు

మిగతా 2వ పేజీలో...

# అటెన్షన్ డైవర్షన్ స్కీమ్

## కెటిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం



**హైదరాబాద్- నీలగిరివార్త :** కెటిఆర్‌కు సిట్ నోటీసులపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఇదంతా కేవలం డైవర్షన్ స్కీమ్ అంటూ విమర్శలు గుప్పించారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పలేక .. నిన్న నాకు, ఇవాళ కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు వెంటపడుతూనే ఉంటామన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా సీఎం ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. బామ్మర్ది బాగోతం బయటపెట్టడంతో ఈ నోటీసులు ఇస్తున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం నుంచి సడీచప్పుడు లేకుండా ఇప్పుడే నోటీసులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు కాంగ్రెస్ సర్కారు నాటకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు ఇవి. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రజల కర్మానికి వదిలేసి దావోస్, అమెరికా పర్యటన పెట్టుకున్నారు. సర్కారు డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని న్యాయస్థానాలు తేల్చి చెప్పినా.. కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో...

## కాలిబాట నుండి కార్ల వరకు

- ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాక
- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క

గురువారం ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు.



## ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

- రూ.5వేల కోట్ల పెట్టుబడులు..
- సుమారు 4వేల మందికి ఉపాధి
- యూపీసీ వోల్ట్ తో తెలంగాణ ఒప్పందం

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.



# ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

- నాలుగు రోజుల పాలు బిజీగా కార్యక్రమాలు
- దిగ్గజ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు
- నేటి ఉదయం హైదరాబాద్‌కు చేరిక



**అమరావతి-నీలగిరివార్త :** దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్ కు చేరుకోనున్నారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా కార్యక్రమాలకు సీఎం హాజరయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్న చంద్రబాబు.. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మి మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో నిర్వహించిన 9కి పైగా సెషన్స్, సమావేశాల్లో పాల్గొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక నుంచి ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక రంగ పోకడలు, పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు ఉపకరించాయని సీఎం చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా సదస్సు దోహదం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025 దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల

మిగతా 2వ పేజీలో...

# స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్

## సంసద్ ఖేల్ మహోత్సవ్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్- నీలగిరివార్త:** ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటలు కేవలం మెడల్స్ కోసమే కాదని.. దేశ ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చూపేందుకు స్పోర్ట్స్ ఒక శక్తిమంతమైన మార్గమని గవర్నర్ వివరించారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంగా మారిందని, యోగాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధాని మోదీ పాలసీలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో ఆయన నాయకత్వ సామర్థ్యం అద్భుతమైనదని కొనియాడారు జిష్ణుదేవ్ వర్మ. ఈశాన్య రాష్ట్రాల నుంచి అన్ని మెడల్స్ వస్తాయని ఊహించలేదని, త్రిపుర నుంచి ఒలింపిక్స్‌కు పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ మంత్రి ఇలాంటి కార్యక్రమం

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త






## ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

**యూపీసీ వోల్ట్ తో తెలంగాణ ఒప్పందం**

**హైదరాబాద్- నీలగిరివార్త :** దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్ లో భాగమని అన్నారు. రెవె-న్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తెలుగు సినిమాలకు గద్దర్ అవార్డులు

**ఫిబ్రవరి 3లోగా దరఖాస్తులకు ఆహ్వానం**




**హైదరాబాద్- నీలగిరివార్త:** 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిలిమ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిలిమ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిమ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్టు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు 'ఉత్తమ సామాజిక సందేశ చిత్రం' అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయ-ణరెడ్డి అవార్డులను అందజేయనున్నామన్నారు. ఈ గద్దర్ అవార్డులకు అర్హులైన నిర్మాతలు, ఇతర దరఖాస్తుదారులు అవార్డులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలను జనవరి 31, 2026 వరకు పొందవచ్చని, తగిన డాక్యుమెంట్లతో కూడిన ఎంట్రీల సమ-ర్పణకు ఫిబ్రవరి 3 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవార్డుల వివరాలు వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపే దరఖాస్తులను సమర్పించాలని అర్హులైన నిర్మాతలను కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 270 మందికి జైలు

**హైదరాబాద్- నీలగిరివార్త:** 2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్‌లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

## ట్రంప్ శాంతి ప్రతిపాదన

**బోర్డ్ ఆఫ్ పీస్ పత్రంపై సంతకం**




**దావోస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం దావోస్‌లో ఇతర వ్యవస్థాపక సభ్యులతో కలిసి 'బోర్డ్ ఆఫ్ పీస్' పత్రాలపై సంతకం చేశారు. ఈ బోర్డ్ ఆఫ్ పీస్ అంతర్జాతీయ సంఘర్షణలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసింది. ఈ బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరమని పలు దేశాలకు ఆహ్వానాల్ని పంపారు. ట్రంప్ ఆహ్వానం మేరకు బోర్డ్ ఆఫ్ పీస్ ప్రతిపాదనకు అర్జెంటీనా, అర్మేనియా, అజర్‌బైజాన్, బహ్రెయిన్, బెలారస్, ఈజిప్టు, హంగేరి, కజికిస్తాన్, మొరాకో, పాకిస్తాన్, యుఎఇ ఆమోదం తెలిపాయి. అయితే ఇప్పటికీ చైనా, జర్మనీ, ఇటలీ, పరాగ్వే, రష్యా, స్లోవేనియా, టర్కీ, ఉక్రెయిన్‌తో సహా అనేక దేశాలు ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలపలేదు. కాగా, ఇజ్రాయిల్ దాడికి గాజా చిన్నాభిన్నమైంది. గాజాలో శాంతిని నెలకొల్పి.. దాని పునర్నిర్మాణం కోసం ఈ బోర్డ్ ఆఫ్ పీస్‌ను ట్రంప్ ఏర్పాటు చేశారు. ఇందులో చేరేందుకు ఆయా దేశాలు చెల్లిచిన డబ్బుతో.. గాజాను పున:నిర్మించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

## స్వల్పంగా దిగివచ్చిన బంగారం ధరలు

**న్యూఢిల్లీ :** బంగారం.. వెండి ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. తులం గోల్డ్‌పై రూ.2,290 తగ్గగా.. కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. తులం గోల్డ్‌పై రూ.2,290 తగ్గడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,54,310 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.2,100 తగ్గడంతో రూ.1,41,450 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,720 తగ్గడంతో రూ.1,15,730 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక సిల్వర్‌కు బ్రేకులు పడ్డాయి. ఈరోజు కిలో వెండిపై రూ.5,000 తగ్గింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.3,40,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి ధర రూ.3,25, 000 దగ్గర అమ్ముడవుతోంది.

# మేడారంలో మెత్తని రోడ్లు!

**రూ. 165 కోట్లతో రహదారుల పటిష్టత.. 418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం**



**ములుగు- నీలగిరివార్త :** ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లు, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ.360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్లతో రహదారుల నిర్మాణం, పటిష్టపనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాలపల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితో పాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశా-రు. పోలీస్ క్యాంపు వద్ద హెలిపాడ్స్ నిర్మాణం, మరవ-త్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుం డా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

### కాలిబాట నుండి కార్ల వరకు

- ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాక
- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు- నీలగిరివార్త :** మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని తెలిపారు.

## ముఖ్యమంత్రివా? సైబర్ నేరగానివా?

మొదటిపేజీ తరువాయి..

బీసీ పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంట పడుతూనే ఉంటం. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నీ వెంటనే పడ్తమని హరీశ్ రావు హెచ్చరించారు. మనం మున్సిపల్ ఎన్నికల్లో పనిచేసుకోవద్దు. ఈ సిట్ నోటీసులు ఇచ్చి దాని చుట్టూ తిరగాలే. నీ బావమరిది బొగ్గు కుంభకోణం భయటకు రావొద్దు. ఈ సిట్ నోటీసుల మీద డైవర్షన్ పాలిటిక్స్ చేయాలే. ఈ డ్రామాలు నడవవు.. జనాలకు అన్నీ అర్థ-మైపోయినయి. నువ్వు ప్రజలను మోసం చేసినవని హరీశ్ రావు మండిపడ్డారు.

**మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా..?**

ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా గురించి ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్ మాట ఇచ్చి, మెదక్‌ను జిల్లాగా చేసి చూపించారని హరీశ్ రావు అన్నారు. . ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం. కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా.. ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే వచ్చాన్నారు.మెదక్‌కు రైలు తెచ్చింది. పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరించింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చింది. మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు. కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే.. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా? అని హరీశ్ రావు మండిపడ్డారు.

## అటెన్షన్ డైవర్షన్ స్కీమ్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం మొగలి రేకులు సీరియల్ నడిపిస్తోంది. రేవంత్‌రెడ్డి విదేశాల్లో విహరిస్తూ అక్కడి నుంచి వచ్చే వరకు ఈ సీరియల్ నడిచేలా ప్లాన్ చేసినట్లు అనిపిస్తోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖల వెన్ను విరిచారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం అని నిరంజన్‌రెడ్డి అన్నారు. రెండేళ్ల క్రితం నమోదైన కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ నేత సోమా భరత్ విమర్శించారు. 'నోటీసు ఇచ్చి .. విచారణకు వచ్చేందుకు కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వలేదు. రెండ్రోజుల క్రితం మరో సీనియర్‌నేత హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారు. కేవలం ప్రశ్నిస్తున్న పార్టీ లక్ష్యంగానే నోటీసులు ఇస్తున్నారు. సిట్ ఎందుకు వేశారో కూడా తెలియదు. ఒక పద్ధతి లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ అక్రమాలను బయటపెడుతుంటే నోటీసులు ఇస్తున్నారు. విచారణకు కేటీఆర్‌తో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరాం. సాక్షిగా విచారణ చేసినప్పుడు న్యాయవాదిని అనుమతించబోమని ఏసీపీ చెప్పారని భరత్ తెలిపారు.

## ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

మొదటిపేజీ తరువాయి..

పెట్టుబడులు సాకారం అయ్యాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు జరిగిన సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, టూరిజం లాంటి రంగాల్లో ఏపీ సాధిస్తున్న విజయాలను వనరుల్ని సమర్థంగా వివరించామని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రపంచ దిగ్గజ సంస్థలు భారత్ వైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. యువ శక్తి, సమర్థ నాయకత్వం, పాలసీల కారణంగా ప్రస్తుతం ప్రతీ రంగంలో భారత్ లో కంపెనీలకు అవకాశాలు పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇక, యూరప్ లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని వారిలో చంద్రబాబు ఆత్మ విశ్వా సం నింపారు. ఇక, దావోస్ వేదికగా జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చారు. అయితే, రేపు ఉదయం 8.25 గంటలకు హైదరాబాద్ చేరుకుని.. అక్కడి నుంచి అమరావతికి బయల్దేరనున్నారు. ఉదయం 11.30 గంటల నుంచి అమరావతి సచివాలయంలో అధికారిక కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొంటారు.

## గ్రూప్-1పై తీర్పు వాయిదా



**హైదరాబాద్- నీలగిరివార్త:** గ్రూప్-1 పై గురువారం తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

## నేడు 11 గంటలకు

మొదటిపేజీ తరువాయి..

నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం స-ంమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.




## స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు ఇంత స్థాయిలో పాల్గొనడం సంతోషకరమని గవర్నర్ అభివర్ణించారు. క్రీడలు ప్రజలకు ఎన్నో నేర-ప్పుతాయన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం వేసే ముందడుగు అని.. 'స్వస్థ భారత్, శ్రేష్ఠ భారత్'కు ఇది తొలి అడుగు అని గవర్నర్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
23.01.2026

# నేడు వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి):

ఉత్తర తెలంగాణ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రోజున స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిసిన సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మరియు స్వామివారి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొనాలని వీరభద్ర స్వామి ఈవో పి కిషన్ రావు అర్చక బృందం కోరారు.

# శ్రీ మాజీ మంత్రివర్యులు ఇనుగల పెద్దిరెడ్డి సతీమణి సునంద దేవి

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి):

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో గురువారం రోజున కుటుంబ సమేతంగా ఆలయంలో స్వామివారికి కూడా మొక్కులు కో రామీసాలు గుమ్మడికాయ అభిషేకం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం అర్చకులు స్వామివారి సన్నిధిలో దంపతులకు దేవస్థానం తరపున స్వామివారి శేష వస్త్రం స్వామివారి చిత్రపటం ప్రసాదం అందించి వేదమంత్రాలతో అర్చకులు వీరభద్రుని ఆశీర్వాదం అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి కిషన్ రావు దేవస్థానం ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాంబాబు రాజయ్య ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పశువుల పునరుత్పత్తిలో సమస్యలు లేకుండా చూసుకోవాలి

- మండల పశువైద్య అధికారి డాక్టర్ నేతాజీ

నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 22 :

రైతులు తమ పాడీ పశువుల్లో పునరుత్పత్తి లో ఎలాంటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు చికిత్సలు చేయించుకోవాలని కల్హర్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ నేతాజీ అన్నారు గురువారం నాడు మండల పరిధిలోని బిబిపేట్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి మరియు పశు సంవర్ధక శాఖ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రైతులకు పశుపోషణ గర్భస్థ సమస్యలు గురించవివరించారు మరియు అవసరమైన వాటికి తగిన మందులను అందజేశారు అదేవిధంగా దూడలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు. గ్రామ పెద్దలు పాడి రైతులు గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కా రెడ్డి. ఎల్ ఏస్ ఏ సూర్యకాంత్. గోపాల్ మిత్రులు జి శ్రీనివాస్ ఎస్ సంతోష్ వి అశోక్ ఓ ఎస్ నారాయణ పాల్గొన్నారు.





# శెట్పల్లి హైస్కూల్‌లో ఉత్సాహంగా 'సీఎం కప్' క్రీడలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:

లింగంపేట్ మండలం పరిధిలోని శెట్పల్లి గ్రామంలో గురువారం విద్యార్థులకు సీఎం కప్ లో భాగంగా క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. శెట్పల్లి హైస్కూల్ హెడ్ మాస్టర్ వసుధ, గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. క్రీడలు – విద్యార్థుల ప్రతిభగ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సీఎం కప్ పోటీలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పాల్గొన్న ముఖ్య అతిథులుఈ క్రీడా వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు: ప్రజాప్రతినిధులు: అయ్యపల్లి సర్పంచ్ గోనె లింగం, పరమళ్ళ సర్పంచ్ లావణ్య, శెట్పల్లి ఉపసర్పంచ్ మన్నే బాలయ్య. వార్డు సభ్యులు: అంజా గౌడ్, సల్ల మల్లయ్య, మిగ్య నాయక్. పాఠశాల సిబ్బంది: పీఈటీ సార్ సంతోష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రీడల పట్ల మెళకువలు నేర్పించారు. గెలుపోటముల కంటే క్రీడల్లో పాల్గొనడం వల్ల కలిగే క్రమశిక్షణ, ఆరోగ్యం ముఖ్యమని వక్తలు పేర్కొన్నారు.



## మున్సిపాలిటీ పోరు వేళ

# కాంగ్రెస్‌లో రోజుకొక చోట చిచ్చు?

- రోడ్డెక్కిన చేవెళ్ల కాంగ్రెస్‌లో ఇప్పుడు కలహాల కాపురం - చేవెళ్ల రాజకీయ చదరంగంలో చెక్ పడేది ఎవరికి?- స్నేహగీతం పాడిన చోట రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్ల పర్వం? - చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నేతల్లో భగ్గుమన్న వర్గ విభేదాలు- ఎమ్మెల్సీ కాలెయాదయ్య వర్సెస్ - నియోజకవర్గఇన్ ఛార్జ్ భీంభరత్- మామూళ్ల బాగోతంపై సవాళ్లు ప్రతి సవాళ్లు






(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

చేవెళ్ల కాంగ్రెస్‌లో ఇప్పుడు కలహాల కాపురం రోడ్డుకెక్కింది. ఎమ్మెల్యే యాదయ్య బీఆర్ఎస్‌లో ఉన్నారా? కాంగ్రెస్‌లో ఉన్నారా? అన్న సస్పెన్స్ కంటే ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు పొలిటికల్ రచ్చ చేస్తున్న నేపథ్యం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోటలో చిచ్చు రేగింది. స్నేహ గీతం పాడిన చోట ఇప్పుడు రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్ల పర్వం నడుస్తోంది. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిన్నటి దాకా ఒకే వేదికపై కనిపించిన నేతల మధ్య ఇప్పుడు మామూళ్ల బాగోతంపై రచ్చ మొదలైంది. భీం భరత్‌కు మామూళ్లు ఇచ్చాను అంటూ ఎమ్మెల్యే పేల్చిన బాంబ్ మున్సిపల్ ఎన్నికల వేళ కాకరేపుతోంది. దీంతో చేవెళ్ల కాంగ్రెస్‌లో ఇప్పుడు కలహాల కాపురం రోడ్డుకెక్కింది. ఎమ్మెల్యే యాదయ్య బీఆర్ఎస్‌లో ఉన్నారా? కాంగ్రెస్‌లో ఉన్నారా? అన్న సస్పెన్స్ కంటే ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు రాజకీయ రచ్చ చేస్తున్న నేపథ్యం. ఎమ్మెల్యే యాదయ్య ఇంచార్జ్ భీం భరత్‌కు మామూళ్లు ఇచ్చానని చెప్పడమే కాకుండా..తనపై సొంత ఊరి వాళ్లతోనే స్పీకర్‌కు ఫిర్యాదు చేయించి తన పరపతి దెబ్బతీస్తారా? అంటూ బహిరంగంగా కామెంట్స్ చేశారు. ఎమ్మెల్యే యాదయ్య కామెంట్స్‌పై భీం భరత్ సీరియస్‌గా రియాక్ట్ అవుతున్నారు. మామూళ్లు ఎక్కడ ఇచ్చావో? ఎప్పుడు ఇచ్చావో? నిరూపించు లేదంటే తలవంచు అంటూ ఎమ్మెల్యేకు ఛాలెంజ్ విసురుతున్నారు. నిరూపించకపోతే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం దగ్గర ముక్కు నేలకు రాయాలంటూ సవాల్ విసురుతున్నారు. కాలె యాదయ్య చేసిన కామెంట్స్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. అంతేకాదు. చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎలా తిరుగుతాడో? చూస్తానంటూ సవాల్ విసురుతున్నాడు.

**చేవెళ్ల రాజకీయ చదరంగంలో చెక్ పడేది ఎవరికి?**

దీంతో చేవెళ్ల పొలిటికల్ చదరంగంలో చెక్ పడేది ఎవరికి? ఇప్పుడు చేవెళ్ల పంచాయితీ గాంధీభవన్ మెట్లు ఎక్కుతుందా? లేక సీఎం రేవంత్ దాకా వెళ్తుందా? అనేది చర్చగా మారింది. మామూళ్ల ఆరోపణలపై విచారణ జరుగుతుందా.? లేక ఇది కేవలం ఒక పొలిటికల్ జిమ్మిక్కా? చేవెళ్లలో ఈ రగులుతున్న సెగఇంకెన్ని మలుపులు తిరుగుతుందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో రోజుకొక చోట రచ్చ తెరమీదకు వస్తుండటంతో కలకలం రేపుతోంది. ఇప్పటికే పటాన్‌చెరు, జగిత్యాల, గద్వాల్ నియోజకవర్గాల్లో వర్గపోరు నిత్యం రగులుతూనే ఉంది. లేటెస్ట్‌గా ఈ జాబితాలోకి మరో నియోజకవర్గం వచ్చి చేరింది. పురపోరు వేళ చేవెళ్ల పంచాయితీ ఇబ్బందికరంగా మారిందట. నిన్నటి దాకా ఒకే వేదికపై కనిపించిన నేతల మధ్య ఇప్పుడు సవాళ్లు ప్రతి సవాళ్లు చేసుకుంటుండటంతో ఇది ఎటువైపు దారితీస్తుందో..కాంగ్రెస్ పెద్దలు చేవెళ్ల పంచాయితీకి ఎలా ఎండ్‌కార్డ్ వేస్తారోనన్నది వేచి చూడాల్సి ఉందని స్థానిక రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

## మేడారంలోకొండెక్కి

# కూర్చున్న కొబ్బరి కాయ బెల్లం ధరలు












- నీళ్ల బాటిల్స్ నుంచి సత్రాలవరకు రేట్లను అమాంతం పెంపుదల
- ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం మహా జాతర
- మహాజాతరలో గజంస్థలం అద్దె 10 వేల రూపాయల పైమాటే!!
- భారీగాతరలివస్తున్న భక్త జనసందోహంతో మేడారం కిటకిట
- సమ్మక్క సారలమ్మలను దర్శనం.మొక్కులచెల్లింపు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం మహా జాతరకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. వన దేవతలు సమ్మక్క సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. అయితే జాతర నేపథ్యంలో కొబ్బరికాయలు, బెల్లం, వాటర్ బాటిల్స్, బొమ్మల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. సామాన్య భక్తులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. కొబ్బరికాయలు, నీళ్ల బాటిల్స్ నుంచి మొదలుకుంటే సత్రాల వరకు రేట్లను అమాంతం పెంచేశారు. రూ. 30కి దొరికే కొబ్బరికాయను రూ. 50కి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్లం పెద్ద ముద్దలను రూ. 70, చిన్న ముద్దలను రూ.100 (అసలు ధర రూ. 70), లీటర్ వాటర్ బాటిల్ రూ. 30, పిల్లల బొమ్మలు రూ. 100(అసలు ధర రూ. 60)కు విక్రయిస్తూ ఉన్నారు ఇక నాన్ వెజ్ విషయానికి వస్తే నాటుకోడి (కిలో) రూ.600, మేకపోతు మాంసం కిలో రూ. 700, గొర్రెమాంసం కిలో రూ.650 కి విక్రయిస్తూ దందా కొనసాగిస్తున్నారు. పది రోజుల క్రితం సాధారణ గది రోజుకు రూ. 2 వేల చొప్పున కిరాయికి ఇవ్వగా, ఇప్పుడే అదే గది రూ. 4 వేలు పలుకుతోంది. ఏసీ గది కిరాయి రూ. 5 వేలు (పది రోజుల క్రితం రూ. 2500) పలుకుతుంది. మహాజాతరలో గజం స్థలం అద్దె గత ఏడాది రూ. 3500 నుంచి రూ. 4 వేలు అయింది ఇప్పుడు ఆ ధరలు రెట్టింపు అయ్యాయి ఈ ఏడాది ఏకంగా రూ. 8 వేల నుంచి రూ. 10 వేలకు చేరింది.

## రేవంత్ రెడ్డి అమెరికాపర్యటన ఖరారు

# రిపబ్లిక్ డే వేడుకలకు దూరం!

- కీలకమైన విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్న ముఖ్యమంత్రి
- హార్వర్డ్ యూనివర్సిటీ నిర్వహించే లీడర్ షిప్ శిక్షణతరగతులకు హాజరు
- పరిపాలనా దక్షతను పెంచుకోవడంలో భాగంగా శిక్షణ తీసుకోనున్న సీఎం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలకమైన విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది హైదరాబాద్‌లో జరిగే గణతంత్ర వేడుకలకు ఆయన హాజరుకావడం లేదు.జనవరి 23వ తేదీన స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు ముగిసిన వెంటనే, ఆయన నేరుగా అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది.

### హార్వర్డ్ యూనివర్సిటీ నిర్వహించే లీడర్ షిప్ శిక్షణతరగతులకు హాజరు

అమెరికా పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి పలువురు అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించి, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేయనున్నారు. పారిశ్రామికవేత్తలతో భేటీ అనంతరం, జనవరి 25 నుండి 30 వరకు ప్రసిద్ధ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రత్యేక లీడర్‌షిప్ శిక్షణ తరగతులకు ఆయన హాజరవుతారు. పరిపాలనా దక్షతను పెంచుకోవడంలో భాగంగా ఈ శిక్షణ తీసుకోనున్నారు.ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉండటం వల్ల, జనవరి 26న హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన అందుబాటులో ఉండరు. సాధారణంగా ముఖ్యమంత్రి సమక్షంలో జరిగే ఈ వేడుకలు, ఈసారి ఆయన లేకుండానే కొనసాగనున్నాయి. రాజ్యాంగబద్ధమైన ఈ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యమంత్రి గైర్హాజరీలోనే జాతీయ జెండాను



ఆవిష్కరించి, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.రేవంత్ రెడ్డి గతంలోనే దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అమెరికా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు హార్వర్డ్ యూనివర్సిటీలో శిక్షణ, ఇటు పారిశ్రామికవేత్తలతో భేటీలు రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకం కానున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో హార్వర్డ్ వంటి ప్రతిష్టాత్మక వేదికపై ఆయన శిక్షణ పొందడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఒక కొత్త చర్చకు దారితీస్తోంది.

# ఏపీలో ఘోర ప్రమాదం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

- గుర్తుపట్టనంతగా బస్సుడ్రైవర్,లారీ డ్రైవర్, క్లీనర్ ల మృతదేహాలు
- నంద్యాలజిల్లా శిరివెళ్లమండలం వద్ద జరిగిన సంఘటన
- ముగ్గురుఅక్కడికక్కడే మరణించగా కొందరు ప్రయాణీకులకు గాయాలు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ఏపీలో ఘోరప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ముగ్గురుఅక్కడికక్కడే మరణించగా కొందరు ప్రయాణీకులకు గాయాలయ్యాయి. ఈ ఘటన నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్టవద్ద బుధవారం అర్ధరాత్రి తరువాత చోటు చేసుకుంది.

### నెల్లూరునుంచి 36మంది

ప్రయాణికులతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ బయలుదేరింది. శిరివెళ్లమెట్టవద్ద బస్సు టైరు పేలడం తో అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ తోపాటు, లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో మంటలు చెలరేగాయి. బస్సు క్లీనర్ ప్రయాణికులను అప్రమత్తం చేశాడు. దీంతో ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకునేందుకు బస్సు నుంచి బయటకు పరుగులు తీశారు. ఇదే సమయంలో అటుగా వెళ్తున్న డీసీపీ వ్యాన్ డ్రైవర్ బస్సు అద్దాలను పగలగొట్టడంతో కొందరు ప్రయాణికులు బస్సు నుంచి బయటకు వచ్చారు. మరికొందరు బస్సు కిటికీల్లోనుంచి దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి.గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరాణ్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బస్సుతోపాటు ప్రయాణికుల లగేజీ మొత్తం దగ్ధమైంది. బస్సు డ్రైవర్ తోపాటు లారీ డ్రైవర్, క్లీనర్ ల మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి.



# మహబూబాబాద్ జిల్లాకాంగ్రెస్ ఎమ్మెల్యే కు నిరసన సెగ

- ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా? అంటూ నిలదీసిన మహిళలు.- ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా? అంటూనిలదీసినమహిళలు- అనూహ్యంగా చోటుచేసుకున్న ఘటనతో ఉద్రిక్తత

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళీ నాయక్కు స్థానికుల నుంచి తీవ్ర నిరసన ఎదురైంది.

### రెండుసంవత్సరాలుగామహిళలసమస్యల్నిపట్టించుకోలేదనిఆరోపణ

గత రెండు సంవత్సరాలుగా తమ సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించిన స్థానిక మహిళలు, ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాత్రమే ప్రజలను గుర్తు చేసుకుంటున్నారా అంటూ ఎమ్మెల్యేను నిలదీశారు. "ఇన్నాళ్లూ మా పరిస్థితి పట్టించుకోని నాయకులు ఇప్పుడు శంకుస్థాపనలు, హామీలతో ఎందుకు వస్తున్నారు?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



అనూహ్యంగా చోటుచేసుకున్న ఘటనతో ఉద్రిక్తత

అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత అనూహ్యంగా చోటుచేసుకున్న ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే మహిళలను శాంతింపజేసేందుకు ప్రయత్నిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో వెలుగు చూసింది. పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న ఇటికాల శ్రావణ్ 34 భార్యతో ఏర్పడిన విభేదాల కారణంగా మనస్తాపం చెంది తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తొమ్మిది సంవత్సరాల క్రితం శ్రవణ్ సుమన్య అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నట్లు ఏడేళ్ల కుమార్తె ఉన్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతుండటంతో రెండేళ్లుగా సుమన్య తన తల్లి వద్దకు వెళ్లిపోయినట్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం శ్రావణ్ తన భార్యకు ఫోన్ చేసి కాపురానికి రావాలని కోరడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిపారు. ఆగ్రహానికి గురైన శ్రావణ్ గదిలోకి వెళ్లి తలుపులు మూసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి బావ కొమరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై నరేష్ తెలిపారు.



## డీసీపీని కూడా వదల్లేదుకదరా?

# మరీ ఇలా తయారయ్యారేంట్రా!

- ప్రస్తుతంప్రపంచాన్నిపట్టిపీడిస్తున్న -ప్రధానసమస్యల్లోసైబర్ మోసం!
- ఏకంగాపోలీస్ అధికారులనుసైతం టార్గెట్ చేస్తున్ననేపథ్యం?
- మూడురోజులుగా డీసీపీశిల్పవల్లి మొబైల్ ఫోన్‌కుఎస్ఎంఎస్‌లు?
- సామాన్యులనుంచిఉన్నతస్థానాల్లోని వారివరకు ప్రతిఒక్కరు టార్గెట్!
- ఈవిషయంసోషల్ మీడియాలో పంచుకున్న డీసీపీశిల్పవల్లి
- బ్యాంకుఖాతాల్లోసొమ్ములన్నీఖాళీ-అయ్యే ప్రమాదం.విసిసజ్జనార్ హెచ్చరిక

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

ప్రస్తుతం ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యల్లో సైబర్ మోసం! ఒకటి. ఈజీ మనీకి అలవాటు పడుతున్న కేటుగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతూ అమాయకులను నిలువునా దోచేస్తున్నారు.సామాన్యుల నుంచి ఉన్నత స్థానాల్లో ఉన్నవారి వరకు ప్రతి ఒక్కరిని టార్గెట్ చేసి దోచేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఇప్పుడు ఏకంగా పోలీస్ అధికారులను సైతం టార్గెట్ చేస్తున్నారు. సామాన్యులే కాదు. ఉన్నతాధికారులు సైతం ఈ ఫేక్ మెసేజ్‌ల బారిన పడుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా ఖైరతాబాద్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లికి వచ్చిన నకిలీ ట్రాఫిక్ చలాన్ మెసేజ్‌లు నగరంలో కలకలం రేపాయి.

### మూడు రోజులుగా డీసీపీ శిల్పవల్లి మొబైల్ ఫోన్‌కు ఎస్ఎంఎస్‌లు

గత మూడు రోజులుగా డీసీపీ శిల్పవల్లి మొబైల్ ఫోన్‌కు వరుసగా కొన్ని ఎస్ఎంఎస్‌లు వచ్చాయి. మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్ పెండింగ్‌లో ఉందని.. వెంటనే కింది లింక్ క్లిక్ చేసి చెల్లించాలని ఆ సందేశాల సారాం శం. అయితే ఆ లింక్‌లు అనుమా నాస్పదం గా ఉండటాన్ని గమనించిన డీసీపీ అవి సైబర్ నేరగాళ్లపనిగా గుర్తించారు. ఆ లింక్‌లపై క్లిక్ చేయకుండా వెంటనే కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంచార్ సాథి పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు.

### ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్న డీసీపీ శిల్పవల్లి

ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్న డీసీపీ శిల్పవల్లి ప్రజలకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెందిన అధికారిక వెబ్‌సైట్లు ఎప్పుడూలిస్త్రశీజ.ఱఅలి అనే ఎక్స్‌టెన్షన్‌తో ముగుస్తాయని చెప్పారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్‌లను పొరపాటున కూడా క్లిక్ చేయకూడదన్నారు. ట్రాఫిక్ చలాన్ల వివరాలను నేరుగా అధికారిక ఈ-చలాన్ వెబ్‌సైట్‌లో మాత్రమే సరిచూసుకోవాలన్నారు.

### బ్యాంక్ ఖాతాల్లో సొమ్ములన్నీ ఖాళీ అయ్యే ప్రమాదం.విసిసజ్జనార్

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ విసి. సజ్జనార్ కూడా ఈ ఫేక్ చలాన్ స్కామ్‌లపై ప్రజలను హెచ్చరించారు. ఫిషింగ్ లింక్‌ల



ద్వారా మోసగాళ్లు అధికారిక పోర్టల్‌ను పోలిన నకిలీ వెబ్‌సైట్లను సృష్టిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఆ లింక్‌లను క్లిక్ చేసి తమ బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారం నమోదు చేయగానే, వారి ఖాతాల నుంచి డబ్బు మాయం అవుతుందని వివరించారు. అనుమానాస్పదమైన మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్లను ఆశ్రయించాలని అధికారులు కోరుతున్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి వరుసషాక్ లు సుశీఇన్ ఫ్రాపై సీబీఐ కేసు

- మరోవైపు ఎస్ఈసీఎల్ భారీ బొగ్గు గని టెండర్‌ను రద్దు- కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇచ్చే ప్రయత్నం
- మహిళా ఐఏఎస్ అధికారులపై వచ్చిన వివాదస్పదకథనాలతో వేదన- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి డబుల్ షాక్!
- కోమటిరెడ్డిబ్రదర్స్ ను బీజేపీలోకి తీసుకొచ్చేఒత్తిడికోణంఏదైనాఉందా?

SUSHEE INFRA
Constructive Contributions

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

సుశీఇన్‌ఫ్రాపై ఢిల్లీ సీబీఐకేసు నమోదు చేయగా మరోవైపు ఎస్ఈసీఎల్ భారీ బొగ్గు గని టెండర్‌ను రద్దు చేసింది.తెలంగాణమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఇటీవల వరస షాక్ లు ఎదురవుతున్నాయి. మహిళా ఐఏఎస్ అధికారులపై వచ్చిన వివాదస్పద మీడియ కథనాలతో వేదనకు గురైన వెంకట్ రెడ్డికి నైనీ కోల్ మైన్ టెండర్ వివాదం వెలుగులోకి రావడం మరింత ఇబ్బందికరంగా మారింది. తన సోదరుడు అనిల్ రెడ్డికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి నైనీ కోల్ మైన్ టెండర్ దక్కించేందుకు ఆయన చేసిన ప్రయత్నాల ప్రహసనమే ఈ రచ్చకంతటికి కారణమన్న వాదన వివాదాన్ని రాజకీయంగా మరో మలుపు తిప్పింది. ఇంతలోనే వెంకటరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాకంపెనీకి షాక్ ఇస్తూ సీబీఐ కేసు నమోదు చేయడం ఆయనకు మరింత సంకటంగా తయారైంది.కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇచ్చే ప్రయత్నం చేసిందంటూ సుశీ ఇన్‌ఫ్రా కంపెనీపై సీబీఐ కేసు నమోదు చేసింది. సుశీ ఇన్‌ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఆలస్యంగా వెలుగు చూసింది. సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్‌లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ ఏ15 గా ఉందని తెలుస్తుంది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు ఇవ్వజూపిందని, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్‌కు భారీగా లంచాలు ఇచ్చినట్టుగా సీబీఐ అభియోగాలు మోపింది. సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్ అకౌంట్లలో దాదాపు రూ.1 కోటి వరకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు జమ చేసినట్లుగా సీబీఐ విచారణలో గుర్తించిన నేపథ్యంలో ఈ కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని వెల్లడించడంతో గమనార్హం.

### కోమటిరెడ్డిబ్రదర్స్ ను బీజేపీలోకి తీసుకొచ్చేఒత్తిడికోణంఏదైనాఉందా?

ఢిల్లీలో కేసు నెం.ఆర్ సీ 217202౩లా004/ సీబీ /ఏసీ-×× నమోదు చేసిన నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేఅధికారులు (1/అ) వెల్లడించారు. అయితే ఈ కేసు నమోదులో కోమటిరెడ్డి బ్రదర్స్ ను బీజేపీలోకి తీసుకొచ్చే ఒత్తిడి కోణం ఏదైనా ఉందా? అన్న అనుమానాలు కూడా ఆసక్తి రేపుతున్నాయి.

### కోమటిరెడ్డి కుటుంబానికి ఎదురుదెబ్బసుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

కు కేటాయించిన బొగ్గు గని కాంట్రాక్టు టెండరు అనుమతి రద్దు కావడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ కోర్బా జిల్లా కుసుముందా ప్రాంతంలో 1,460 రోజుల పాటు ఉపరితల బొగ్గు గని తవ్వకాలు చేపట్టడానికి సుశీ హైటెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎస్ఈసీఎల్ గతంలో





అనుమతినిచ్చింది. గత సెప్టెంబరు22న టెండర్ అనుమతి ఉత్తర్వులు జారీ చేసినా, ఫిక్స్డ్ డిపాజిట్ రూ.18.99 కోట్లు, అదనపు పీఎస్ఓ కింద మరో రూ.108.83 కోట్లను సుశీ ప్రాజెక్ట్స్ చెల్లించలేదని, అలాగే పనులు కూడా మొదలు పెట్టకపోవడం తో టెండర్ అనుమతి లేఖను రద్దు చేయాలని సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) నిర్ణయించింది.దీంతో పాటు సుశీ ప్రాజెక్ట్స్ ఎర్నెస్ట్ డిపాజిట్ కింద చెల్లించిన రూ.50 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈసీఎల్ వెల్లడించింది. నిబంధనల ప్రకారం సుశీ కంపెనీపై ఎలాంటి పనులు జరపకుండా ఏడాది పాటు నిషేధించే హక్కు తమకు ఉందని.. సుశీ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి తమకు అధికారముందని ఈ సందర్భంగా ఎస్ఈసీఎల్ స్పష్టం చేయడం

# షాద్ నగర్ మున్సిపాలిటీనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- అభివృద్ధి జోరు.. కాంగ్రెస్ హోరు
- రూ. 3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్ 22/01/2026**

షాద్ నగర్ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో టియుఎఫ్ఐడిసి మరియు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా దాదాపు మూడు కోట్ల రూపాయల పనులకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు.

1. భగీరథ కాలనీ లో సీసీ రోడ్డు
2. మల్లికార్జున కాలనీ నుండి హాజిపల్లి రోడ్డు వరకు సీసీ రోడ్డు - 300 మీటర్లు
3. జిహెచ్ఆర్ కాలనీలో ఒక సీసీ రోడ్డు
4. తిరుమల కాలనీ లో 2 సీసీ రోడ్డులు
5. వెంకటేశ్వర కాలనీ లో పార్క్ అభివృద్ధి కోసం ఒక బోర్ డ్రిల్లింగ్ చెయ్యడం కోసం శంకుస్థాపన చేశారు.
6. 27వ వార్డులో ఉర్దూ మీడియం స్కూల్ ఎదురుగా ఒక సీసీ రోడ్డు
7. 22 వ వార్డులో బాలరాజు గౌడ్ ఇంటి పక్కన ఒక డ్రైనేజ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.

టియుఎఫ్ఐడిసి మరియు మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి దాదాపు 3 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలోనే షాద్ నగర్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తన శాశ్వతులకు కృషి చేస్తారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..



# తాండూరు మున్సిపల్ కమిషనర్ గా మధుసూదన్ రెడ్డి

**తాండూరు, జనవరి 22 నీలగిరి వార్త:**



తాండూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా మధుసూదన్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. తాండూరు లో విధులు నిర్వహించిన యాదగిరి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మధుసూదన్ రెడ్డి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలోని వార్డు లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలు సమర్థంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాన్నాని అన్నారు.

# అప్పల శ్రీకాంత్ యాదవ్ పెద్దకర్మ కార్యక్రమం

- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక
- అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

రాయదుర్గం అప్పల శ్రీకాంత్ యాదవ్ స్వగృహంలో జరిగిన పెద్దకర్మకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కె సాయన్న ముదిరాజ్ పాల్గొని పూలతో నివాళులర్పించి అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి శ్రీకాంత్ యాదవ్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నివాళులర్పించడం జరిగింది. శ్రీకాంత్ పెద్దకర్మ కార్యక్రమంలో బంధువులు మిత్రులు అందరు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. రాయదుర్గం అప్పల మల్లేష్ యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు అప్పల కృష్ణ యాదవ్ అల్లాడి యాదయ్య యాదవ్ అప్పల రమేష్ యాదవ్ మల్లేష్ యాదవ్ చంద్రశేఖర్ యాదవ్ రమేష్ యాదవ్ లక్ష్మీకాంత్ యాదవ్ మల్లేష్ యాదవ్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.



# కాంగ్రెస్ అవినీతి,అక్రమాలను ప్రశ్నించినందుకు కేటీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం సిగ్గు చేటు

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి ఉమ్మడి నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ 22/01/2026**



కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకేమొన్న హరీష్ రావు గారికి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి నోటీసులు ఇచ్చారని, పరిపాలనను గాలికి వదిలి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి కేటీఆర్ గారికి,హరీష్ రావు గారికి నోటీసులు ఇస్తూ కక్ష సాధింపు రాజకీయాలు చేస్తూన్నారని,ప్రజా వ్యతిరేకతను దృష్టి మరల్చేందుకే ఈ నోటీసుల డ్రామాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీకి చట్టం పట్ల,న్యాయ స్థానాల పట్ల గౌరవం ఉందని.ఎన్ని నోటీసులు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల పట్ల పోరాటం ఆపదని నవీన్ రెడ్డి అన్నారు.

# ఆవిష్కరణలు, సుస్థిరతపై మేధోమథనం: కేఎల్ హెచ్ బాచుపల్లి క్యాంపస్‌లో సదస్సు






**హైదరాబాద్, నీలగిరి వార్త (జనవరి 22 ):**

కేఎల్ హెచ్ బాచుపల్లి క్యాంపస్, రోటరీ ఎంపవరింగ్ యూత్ ఇనిషియేటివ్ సహకారంతో "టెక్నాలజీ, ఇన్నోవేషన్ అండ్ సస్టైనబిలిటీ ద్వారా యువత సాధికారత" అనే ఇతివృత్తంపై 'టెక్నాలజీ కాంక్లేవ్ 2026'ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కాంక్లేవ్ ఒక డైనమిక్ నాలెడ్జ్ ఫోరమ్‌గా ఉద్భవించింది, ఇది వ్యవసాయం, ఆటోమేషన్, పునరుత్పాదక ఇంధనం, సుస్థిరత మరియు అభివృద్ధి చెందుతున్న డిజిటల్ సాంకేతికతలలోని విశిష్ట నిపుణులను అత్యంత ప్రభావవంతమైన చర్చల కోసం ఒకచోటకు చేర్చింది. ఈ కాంక్లేవ్‌లో లోతైన డొమైన్ నైపుణ్యం మరియు నిజ-ప్రపంచ దృక్పథాలను పంచుకున్న ప్రముఖ వక్తల ప్యానెల్ పాల్గొంది. అగ్రికల్చరల్ సైంటిస్ట్ డాక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి ప్రెసిషన్ ఫార్మింగ్ సొల్యూషన్స్‌లో పురోగతిని వివరించగా, అగ్రి-టెక్ స్పెషలిస్ట్ మిస్టర్ నవీన్ కుమార్ ఐఓటీ (×శీ) ఆధారిత స్మార్ట్ మరియు సుస్థిర వ్యవసాయంపై అంతర్దృష్టులను అందించారు. ఆగ్రో-ఆటోమేషన్ నిపుణులు రోటేరియన్ పి. చందన్ కుమార్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ మరియు అగ్రి-ఇన్నోవేషన్ పాత్రను నొక్కి చెప్పారు, మరియు అగ్రి-రోబోటిక్స్ స్పెషలిస్ట్ మిస్టర్ సుశాంత్ ఆధునిక వ్యవసాయంలో రోబోటిక్స్ డిజైన్ మరియు ఫార్మ్ ఆటోమేషన్ యొక్క పరివర్తనాత్మక సామర్థ్యాన్ని హైలైట్ చేశారు.సుస్థిరత మరియు క్లీన్ ఎనర్జీకి అంకితమైన సెషన్లలో గ్రీన్ ఎనర్జీ స్పెషలిస్ట్ లెఫ్టినెంట్ కల్నల్ బాల కృష్ణన్; వేస్ట్ మేనేజ్‌మెంట్ మరియు ఫోరెన్సిక్స్‌పై ప్రసంగించిన ఎన్విరాన్మెంటల్ కాంప్లయన్స్ స్పెషలిస్ట్ మిస్టర్ హర్షవర్ధన్ ఎర్ర; సుస్థిర మొబిలిటీలో నాయకత్వాన్ని నొక్కి చెప్పిన ఈ-మొబిలిటీ స్పెషలిస్ట్ రోటేరియన్ దేవేందర్ రెడ్డి; మరియు భవిష్యత్ పరిశ్రమలను రూపొందించే జూా+ ఫ్రేమ్‌వర్క్‌లు మరియు సర్క్యులర్ ఎకానమీ పద్ధతులపై మాట్లాడిన సుస్థిరత నిపుణురాలు రోటేరియన్ పద్మజ తమ ఆలోచనలను పంచుకున్నారు.డిజిటల్ మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగం నుండి కూడా ఈ కాంక్లేవ్ అద్భుతమైన దృక్పథాలను ప్రదర్శించింది. ఈసీఈ (జుజజు) విభాగం ప్రిన్సిపాల్ మరియు ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. కోటేశ్వరరావు కంప్యూటర్ విజన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (×శీ), ఐటీ మరియు ఎస్ఏపీ (ూాూా) లీడర్‌షిప్ మరియు టాలెంట్ డెవలప్‌మెంట్‌పై అంతర్దృష్టులను అందించారు. రోటేరియన్ ప్రవీందర్ రావు ఎస్ఏపీ లీడర్‌షిప్ మరియు స్ట్రాటజిక్ టాలెంట్ డెవలప్‌మెంట్‌ను హైలైట్ చేయగా, డాక్టర్ మునిరాజు నాయుడు ఐఓటీ, సెన్సార్ నెట్‌వర్క్‌లు, వైర్‌లెస్ కమ్యూనికేషన్ మరియు ఇంటెలిజెంట్ కంప్యూటింగ్‌పై చర్చించారు, ఇది ఇన్నోవేషన్‌ను నడిపించే అధునాతన సాంకేతికతల కలయికను బలోపేతం చేసింది.ఈ సదస్సును ఉద్దేశించి కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఇఅర్.కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, "టెక్నాలజీ కాంక్లేవ్ 2026 యువతకు ఆవిష్కరణలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు సుస్థిరతతో కూడిన ఆలోచనా విధానాన్ని పరిచయం చేయడం ద్వారా భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నిపుణులను పెంపొందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇటువంటి వేదికలు విద్యార్థులు తమ జ్ఞానాన్ని ఉద్దేశపూర్వకమైన చర్యగా మార్చడానికి మరియు సమాజ పురోగతికి అర్థవంతంగా దోహదపడటానికి ప్రేరణనిస్తాయి" అని అన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. కోటేశ్వరరావు నాయకత్వంలో నిర్వహించబడిన మరియు కన్వీనర్ అలాగే ఫ్యాకల్టీ మద్దతుతో జరిగిన ఈ కాంక్లేవ్, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యానికి మరియు ఆలోచింపజేసే సంభాషణలకు సాక్ష్యంగా నిలిచింది. ఇది కేఎల్ హెచ్ బచుపల్లి క్యాంపస్‌ను ఇన్నోవేషన్-ఆధారిత మరియు పరిశ్రమలకు అనుగుణమైన విద్యకు ఒక ఉత్ప్రేరకంగా నిలబెట్టింది.

# పెరుగుతున్న ట్రాఫిక్ కి అనుగుణంగా సమస్య లను అధిగమించే చర్యలు

- ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలో ని వైశాలి నగర్ నుండి మసీదు బండ వైపు రోడ్డు లో గల రైల్వే అండర్ పాస్ వద్ద నిత్యం తీవ్ర ట్రాఫిక్ సమస్య తో ఇబ్బందులకు గురిఅవుతున్నాం అని కాలనీ వాసుల విజ్ఞప్తి మెరుకు రైల్వే అండర్ పాస్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రోజు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ , అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ హన్మంత రావు , ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి , ట్రాఫిక్ సిఐ సురేష్ మరియు పలు కాలనీల అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. హఫీజ్పేట్ మంజీర రోడ్డు నుండి మసీదు బండ కు వెళ్లే లింక్ రోడ్డు లో గల రైల్వే అండర్ పాస్ వద్ద ఉదయం ,సాయంత్రం తీవ్ర ట్రాఫిక్ సమస్య తో ఇబ్బందులు ఎదురుకొంటున్నాం అని అండర్ పాస్ సమీపంలో నివసిస్తున్న సుమారు 15 కాలనీల అసోసియేషన్ సభ్యులు కొద్దీ రోజుల క్రితం నాకు వినతి పత్రం సమర్పించడం ద్వారా నా దృష్టికి రావడం జరిగినది అని, అట్టి విషయం అయి ఈ రోజు ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ట్రాఫిక్ సమస్య ను శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని,ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ప్రజల ట్రాఫిక్ ఇక్కట్లను తీర్చాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కారాని కై తీసుకోవాల్సిన చర్యల పై



చర్చించడం జరిగినది అని అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలిపారు. భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చే విధంగా చర్యలు చేపడుతామని, ట్రాఫిక్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత తక్కువ నష్టం జరిగేలా స్టీల్ బ్రిడ్జి పనులను చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే కి క్యాంపు కార్యాలయంలో సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం కారణంగా నష్టపోతున్న బాధితులతో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజలకు మెరుగైన సౌకర్యం కలిగేలా బ్రిడ్జ్ నిర్మాణ పనులను చేపడుతూనే స్టీల్ బ్రిడ్జి కారణంగా నష్టం జరుగుతున్న వారికి సాధ్యమైనంత నష్టనివారణ తగ్గేలా సాధ్యాసాధ్యాలను పరిశీలించి అందుకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోన్ హెచ్ - సిటి విభాగం చీఫ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్బి ట్రాన్స్మిషన్ డీజీఎం, నిర్మాణ సంస్థ, బాధితులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు 'టి యు డబ్ల్యూ జె (హెచ్ 143 ) నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 'టి యు డబ్ల్యూ జె (హెచ్ 143 ) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు (శుక్రవారం, జనవరి 23 ఉదయం 11 గంటలకు శుక్రవారంఘనంగా జరగనున్నట్లు సింగిరెడ్డి కృష్ణారెడ్డి (గౌరవాధ్యక్షులు), ఎమ్. సుగ్రీవుడు (అధ్యక్షులు), మాధవరెడ్డి (ప్రధాన కార్యదర్శి), ఎర్రోళ్ల బాబు (కోశాధికారి) ఒక ప్రకటనలో తెలిపారు. సూరారం పరిధిలోని టూలిప్ హోటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ హాజరుకానున్నారు. వారితో పాటు యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి జర్నలిస్టు నేతలు పాల్గొని నూతన కమిటీని అభినందించనున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం మరియు యూనియన్ భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. జర్నలిస్టుల ప్రయోజనాల దృష్ట్యా ఈ వేదికపై పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని యూనియన్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాన్ని జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని నూతన కమిటీ ప్రతినిధులు కోరారు.

# తెలంగాణ సాయి ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్లోని శ్రీరామ్ నగర్ లో గల శివ మార్కండేయ ఆలయంలో తెలంగాణ సాయి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మరియు భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత హాజరై శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం తెలంగాణ సాయి గారు ముఖ్య అతిథులకు శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడే రాజశేఖర్ , గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్ , రుద్ర దూలప్ప ,బొడ్డు శ్రీనివాస్ , మరియు కమిటీ సభ్యులు కుల బాంధవులు బస్తీ నాయకులు పాల్గొనడం జరిగింది.





# మినీ ట్యాంక్ బండ్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాను

**- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రజలందరూ సేదతీరే విధంగా, ఆహ్లాదకరమైన వాతావరణం ప్రతిబింబించే విధంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన మినీ ట్యాంక్ బండ్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ,సూర్యాపేటను ఒక ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ట్యాంక్ బండ్ సంబంధిత పనులు పూర్తిగా నిలిచిపోయి ఉండటంతో, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ.5 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ సుందరికరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.
ఈ అభివృద్ధి పనులను ఆరు నెలల లోపు పూర్తిచేసి, సూర్యాపేట ప్రజలకు మినీ ట్యాంక్ బండ్‌ను ఒక ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఇక్కడికి వచ్చే పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా క్యాంటీన్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, విశ్రాంతి ప్రదేశాలు సహా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.అదేవిధంగా, తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రత్యేకంగా కోటి రూపాయల అంచనా వ్యయంతో 80 సీట్ల ఏసీ బోట్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ బోట్ నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, నెలలోపు పూర్తిచేసి పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ బోట్‌ను ప్రధానంగా బర్త్‌డే పార్టీలు, చిన్న ఫంక్షన్లు, చెరువు మధ్యలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. సద్దుల చెరువు పరిసర ప్రాంతంలోని సుమారు 5 ఎకరాల పార్క్ స్థలంలో రూ.15 కోట్లతో ఒక అ అంతర్జాతీయ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు



అయినట్లు తెలిపారు. ఈ పార్క్‌కు త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని, అవసరమైతే ఇంకా రూ.10 కోట్లు అదనంగా వెచ్చించి అయినా పార్క్‌ను ట్యాంక్ బండ్, ఐలాండ్ పార్క్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలతో కుటుంబ సమేతంగా వచ్చే వారికి వినోదంగా గడిపేలా ప్లేయింగ్ జోన్, మినీ థియేటర్ వంటి ప్రత్యేక ఆకర్షణలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా సూర్యాపేటను పర్యాటక రంగంలో ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట పర్యాటక అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినందుకు పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావుకి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, వెలుగు వెంకన్న, ఫరూక్, దొంతిరెడ్డి సైదిరెడ్డి,, ధర్మానాయక్, పర్యాటక శాఖ అదికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్ద గా.. నూతన ముఫ్తి గా.ఖాతీబ్ -ఏ - ఈదెన్ గా.ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభిష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దింతో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు. స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గా లో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా,



జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి చరిత్రలో దేవరకొండ బ్రాంచ్ సువర్ణ అధ్యాయం

- దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు అవార్డుల పంట:
- భారతదేశ ఎల్ఐసి లో ప్రీమియం పాలసీలో ఐదో ర్యాంక్
- 314 బ్రాంచీలతో సమ ఉజ్జీగా 19 వ స్థానం సాధించిన దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్
- ప్రతి కుటుంబంలో ఎల్ఐసి జీవిత బీమా తప్పనిసరి
- నూతన ఏజెంట్లకు దిశా నిర్దేశం ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికి పాలసీ
- జీవితాన్ని భద్రపరచుకోవడానికి మొదటి పెట్టుబడి జీవిత బీమా
- చిన్న పెద్ద తేడా తారతమ్యం లేకుండా పెద్దగా నిలిచిన సంస్థ ఎల్ఐసి
- దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్లకు హృదయపూర్వక ధన్యవాదాలు
- ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సపావట్ రాము చౌహన్

**దేవరకొండ జనవరి 22**

భారతదేశ ఎల్ఐసి చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటూ ఎల్ఐసి అనే జీవిత చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు ఉండాలన్న సదుద్దేశంతో నిత్యం అంకుటిత శ్రమతో ప్రజలకు జీవిత బీమా నే ప్రామాణికంగా ఉండాలన్న వారి లక్ష్యం కోసం పనిచేస్తూ వారి జీవిత ప్రయాణంలో దినదినాభివృద్ధి చెందుతూ తనకంటూ ప్రత్యేకమైన వ్యక్తులలో చెరగని ముద్ర వేసుకుంటూ ముందుకెళ్తున్న జీవిత బీమా దారుడు ఎల్ఐసి లో కిరీటం లేని మగమహారాజు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే వివేకానందుడు రాజ్యాంగ స్ఫూర్తితో ఎల్ఐసి లో జీవిత బీమా పాలసీ ప్రతి కుటుంబ రాజ్యాంగంలో ఉండాలని ఉక్కు సంకల్పంతో ముందుకెళుతున్న మారుమూల తండాలో గిరిజన ముద్దుబిడ్డ దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సపావట్ రాము చౌహన్.!!!లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఎల్ఐసి "డార్జిలింగ్ డ్రీమ్స్" ఇన్నోవేషన్, ఇండివిజల్ బ్రాంచ్ మార్కెటింగ్ మేనేజర్ల సమావేశం డార్జిలింగ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ వారు ఆయా ప్రాంతాలకు చెందిన మార్కెటింగ్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్ఐసి లో భారతదేశంలోని 314 బ్రాంచులలో ఉత్తమ ప్రతిభ కలిగిన బ్రాంచ్ మేనేజర్లకు బ్రాంచ్ లకు అవార్డులతో పాటు సన్మాన ఉత్సవం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ వ్యాపారంలో భారతదేశంలోని 314 ఎల్ఐసి బ్రాంచ్ లకు దీటుగా వివిధ రకాల పాలసీలో అగ్రగామిగా నిలిచి భారత దేశ ఎల్ఐసి చరిత్రలో 19 వ ర్యాంకును , ప్రీమియం పాలసీలో 5వ ర్యాంకును ఎల్ఐసి వివిధ రకాల పాలసీలో 4వ ర్యాంకును సాధించడంలో కీలక పాత్ర పోషించిన దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ ను జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అవార్డు ను అందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

**భవిష్యత్తుకు భరోసా కలిగించడమే ఎల్ఐసి ముఖ్య ఉద్దేశం**

దశాబ్దాలుగా మనతో ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బీమా సంస్థ ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యతలకు ఎప్పటికప్పుడు నమ్మకమైన ఆర్థిక పథకంతో ప్రతి కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా కలిగించడమే ముఖ్య ఉద్దేశం గా ఎల్ఐసి పనిచేస్తుందని
ఎల్ఐసి ఎంతోమంది ప్రేమాభిమానాలు పొంది గొప్ప చరిత్రకు నిలువుటద్దంలో ఉంటూ సరికొత్త ఒరవడిని ప్రస్తుత యువతరానికి ఆదర్శంగా ఉంటూ మారుతున్న జీవన పరిస్థితులలో కూడా జీవిత బీమా యొక్క అవసరం చాలా ఎక్కువగానే ఉంటుంది అని ఎప్పటికప్పుడు రుజువు చేస్తూ ప్రతి మానవ జీవితంలో ప్రతి దశలో కూడా జీవిత బీమా అవసరం ఎంత చక్కగా ఉపయోగపడుతుందో తెలుపుతూ యుక్త వయసులో ఉన్న కెరీర్ అప్పుడే ప్రారంభించిన పదవి విరమణకు దగ్గర్లో ఉన్న ఇలా ఏ దశలో నైనా సరే జీవితాన్ని భద్రపరచుకోవడానికి మనం పెట్టాల్సిన మొదటి పెట్టుబడి జీవిత బీమా ఎల్ఐసి నేని అనే విధంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిలో వారిలో ఒక కుటుంబ పెద్దగా నిలిచిన సంస్థ ఎల్ఐసి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అని ఎల్ఐసి సీనియర్ ఫ్యాన్స్ మేనేజర్ రాము చౌహన్ పేర్కొన్నారు.

**దేవరకొండ ఏజెంట్లు తమ కార్యదక్షతతో నూతన అధ్యాయం**

దేవరకొండ బ్రాంచ్ ను భారతదేశంలోని 314 బ్రాంచీలలో దేశవ్యాప్తంగా 4వ ర్యాంకు ప్రీమియం పాలసీలో 5వ ర్యాంకు సాధించడమే కాకుండా వివిధ రకాల పాలసీల రూపంలో కూడా 19 నెంబర్ గా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా






ఉందని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ అన్నారు. తమ ఏజెంట్లు తమ కార్యదక్షతతో ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పారని ప్రశంసించారు. ఇది తమ ఏజెంట్ల అలుపెరగని కృషికి అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఐసి తన వినియోగదారులకు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని తమ ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఉండే విధంగా ప్రతి ఒక్క ఏజెంట్ కలిసికట్టుగా పనిచేస్తూ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ను ఎవరెస్ట్ అంచుల వరకు తీసుకెళ్లారని ఆయన ఈ సందర్భంగా పూనారుద్ఘాటించారు.

## దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు కొత్తతరం ఆవశ్యకత అవసరం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్లో రానున్న రోజులలో పట్టణాలకు గ్రామాలకు పరిసర తండాలకు పరిమితమవుతున్న పాలసీలు మరింత ముందడుగు దిశగా ప్రతి కుటుంబానికి కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఎల్ఐసి పాలసీ తప్పనిసరిగా ఉండాలన్న దిశా నిర్దేశంతో వారి జీవితానికి అండగా వారి కుటుంబానికి నిండుగా ఎల్ఐసి ఎప్పుడు ముందుండాలన్న సదుద్దేశంతో భారతదేశ చరిత్రలో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు లిఖితపూర్వకమైన ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించబోతున్నామన్న నానుడితో ముందుకెళ్తామని తమ ఏజెంట్లు ఈ లక్ష్యం దిశగా ముందుకెళ్లాలని తమ లక్ష్యాన్ని ఏనాడూ మర్చిపోకుండా తక్కువ ప్రీమియంతో ఎక్కువమంది ప్రజలకు ఇన్సూరెన్స్ కవరేజ్ని అందించే బాధ్యతగా ముందుకెళ్తామని వారు తెలిపారు. ఎంతో అనుభవం పాలసీదారులకు ప్రతి ఫలమాత్మక ఫలితాలను ఇవ్వడంలో ఎల్ఐసి సంస్థ ముందంజలో ఉంటుందని ఇటువంటి సంస్థలు కొత్తతరం ఆవశ్యకత ఎంతైనా ఉందని రానున్న రోజులలో నూతన పరమైన ఏజెంట్లను యువతతో భర్తీ చేయాల్సిన అవసరం ఉందని అని ఆయన తెలిపారు.

# మిర్యాలగూడ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతులకు శుభవార్త

**నీలగిరి వార్త/జనవరి 22/మిర్యాలగూడ**

మిర్యాలగూడ పరిసర ప్రాంత గ్రామ నిరుద్యోగులకు విజిడం ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో డి డి యూ - జీకే వై ప్రోగ్రాం ద్వారా జనరల్ జనరల్ డ్యూటీ అసిస్టెంట్ నందు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి తదనంతరం జాబు కల్పించబడును. ఈ మూడు నెలలు ఉచిత శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్, ఉచిత యూనిఫామ్ తో పాటు 3000 స్కాలర్షిప్ అందించడం జరుగుతుంది. కావున నిరుద్యోగ యువతులు ఇట్టి అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం. సంప్రదించవలసిన చిరునామా విజ్డం ట్రైనింగ్ సెంటర్ సుధా బ్యాంక్ పైన మిర్యాలగూడ 6304491125.

**శిక్షణ కాలపరిమితి:**
- 3/6 నెలల శిక్షణ
- శిక్షణ అనంతరం ఉద్యోగం

**అర్హతలు:**
- 18 నుంచి 30 సంవత్సరాల లోపు గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు
- 10th/Inter/Degree తరగతి పాస్ ఆపైన

**కావలిసిన ధృవపత్రాలు:**
- ఆధార్, ఓటర్ కార్డు
- విద్యార్హత ధృవీకరణ పత్రాలు
- కుల ధృవీకరణ పత్రం
- తెలుపు రేషన్ కార్డు
- పాస్ పోర్టు సైజ్ ఫోటోలు (6)

Ministry of Rural Development | DDU-GKY Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana — Empowering India • Powering the World | Government of Telangana

# దేవరకొండ కృష్ణవేణిలో క్రీడా మహోత్సవ్ 2026

**దేవరకొండ నీలగిరి వార్త**

క్రీడా మహోత్సవం 2026 లో భాగంగా దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడా మహోత్సవ్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కే. అనిత దేవరకొండ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు శారీరక దృఢత్వానికి మానసిక ఎదుగుదలకే కాకుండా విద్యార్థులలో ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలిగించడానికి చదువుతోపాటు ఈ ఆటల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమయపాలన పాటించి ఆటలతో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో ఆడడానికి సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, జోనల్ ఇన్చార్జి ఐ నాగేశ్వరరావు, డైరెక్టర్ సి. రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# హజ్రత్ సయ్యద్ సులేమాన్ షా వలి ఉర్సు గంధం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న హజ్రత్ సయ్యద్ సలేమాన్ షావలి ఖాద్రి ఉర్సు పవిత్ర గంధాన్ని అందుకోవడం కోసం విచ్చేసిన భక్తుల రాకతో పట్టణం పోటెత్తింది. ఈ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.మంగళవారం సాయంత్రం దేవరకొండ మున్సిపాలిటీ నుండి ఊరేగింపుగా పూర వీధుల నుండి బయలుదేరి దర్గా వద్దకు చేరుకోక ఈ గంధాన్ని అందుకోవడానికి భక్తులు పోటీపడి ఒకరికొకరు తోచుకుంటూ పవిత్ర గంధాన్ని అందుకున్నారు. చుట్టుపక్కల గ్రామపంచాయతీ భక్తుల రాకతో దర్గా వద్ద సందడి నెలకొంది. దర్గా వద్ద గంధం లో పాల్గొన్న భక్తులు వారి మొక్కలు భాగంగా మొక్కలను చెల్లించుకున్నారు. దర్గా కమిటీ నిర్వాహ కమిటీ మాట్లాడుతూ రేపు ఉర్సు ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ సయ్యద్ సులేమాన్ షా వలి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అహ్మద్ బాబా అండ్ బ్రదర్స్, సయ్యద్ అబ్జాల్, సయ్యద్ ఉస్మాన్ అండ్ బ్రదర్స్,సయ్యద్ సిద్ధిక్,సయ్యద్ అంజద్,సయ్యద్ ఎజాస్, సయ్యద్ ఖాజా పాషా, సయ్యద్ షబ్బీర్ సయ్యద్ సాబెర్, సయ్యద్ ఖాజా పాషా అండ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి,వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు.అనంతరం రోగులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి,స్వయంగా భోజనం చేయడం జరిగింది.వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న ఎస్ ఐ ని సన్మానించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు ఎస్సైగా పనిచేసే బదిలీపై వెళ్తున్న ఎస్సై వెంకన్న గౌడ్ ను గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు డైరెక్టర్ సరికొండ వెంకన్న లు గురువారం పోలీస్ స్టేషన్లో శాలువతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చండూరు ఎస్సైగా పోలీస్ సేవలు అందించిన వెంకన్న గౌడ్ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. గుర్రంపోడు ఎస్సైగా బదిలీపై వెళుతున్నారని అక్కడ కూడా ప్రజలకు పోలీస్ సేవలు అందించి మన్ననలు పొందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# దేవరకొండ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పర్యావరణం పై అవగాహన

- విద్యార్థులకు అవగాహన కల్పించిన కవిరాజు "డాక్టర్ జయరాజ్"

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పర్యావరణం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కవి రాజు పాటల రాజు "డాక్టర్ జయరాజు", మిలియన్ ఫార్మర్ ఆఫ్ ఇండియా-2024 అవార్డు గ్రహీత లోకసాని పద్మా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కవిరాజు డాక్టర్ జయరాజు మాట్లాడుతూ విద్యార్థి దశనుండే పరిసరాల పరిశుభ్రతను అలవాటు చెయ్యాలి అని పర్యావరణానికి పెను సవాలుగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని వ్యక్తిగతంగా తగ్గించుకోవడంతో పాటు ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలను, సమాజానికి అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేయాలనీ తెలిపారు. చిన్న వయస్సు నుంచే పర్యావరణంపై అవగాహన కల్పిస్తేనే భవిష్యత్తులో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగరాన్ని నిర్మించుకోగలమని తెలిపారు. ప్రతి విద్యార్థి పర్యావరణ రక్షణలో భాగస్వామి కావాలని, మొక్కలు నాటడం ప్లాస్టిక్ నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఆయన వివరించారు. భారతీయ చింతనలో, వాఙ్మయంలో ప్రకృతికి ఆరాధనాభరితమైన స్థానం ఇవ్వబడింది. "సర్వేజనా సుఖినోభవంతు" అనడమే కాకుండా సమస్త జీవులు కూడా సుఖంగా ఉండాలని అభిలషించారు. అదేవిధంగా ప్రకృతిలోని ప్రతి అణువుకు దైవత్వాన్ని, భూమికి శాంతి, నింగికి శాంతి, అంతరిక్షానికి శాంతి, అగ్నికి శాంతి, నీటికి శాంతి, దిక్కులకు శాంతి, ఓషధులకు



శాంతి చివరకి శాంతికే శాంతి కావాలని ఆకాంక్షించారు. గాలి,నీరు, నేల,ఆహారం అవసరం. చెట్లు పక్షులు జంతువులను మనం జాగ్రత్తగా చూసుకుంటే మనకు కావలసినవి వాటినుండి దొరుకుతాయి అని అవి క్షేమంగా ఉంటేనే మనం కూడా క్షేమంగా ఉంటాం మని కాగా ప్రకృతిలోని ప్రతి ప్రాణికి ఒక్కొక్క ప్రత్యేకమైన స్థానం ఉంది ప్రపంచంలోని ప్రతి జీవికి శక్తి సూర్యుడి నుండి లభిస్తుంది అని తెలిపారు. భూమిపై నివసించే రకరకాల జీవులు ఒకదానిపై మరొకటి ఆధారపడి జీవిస్తున్నాయి. అన్ని జీవరాశులకు ప్రధాన ఆహారం మొక్కల నుండి అందుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ చెరుపల్లి శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం

- బొజ్జగాని నాగలక్ష్మి జన్మదిన సందర్భంగా వృద్ధులకు, అనాథలకు అన్నదానం మరియు పండ్లు పంపి
- మాధవ సేవే మానవ సేవ"ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ సేవలు అభినందనీయం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22**

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామపరిధిలో ఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన బొజ్జగాని నాగలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి స్త్రీలకు, అనాధలకు, అన్నదానము మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, ఆశ్రమ నిర్వాకురాలు,నాగిరెడ్డి విజయమ్మ, తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవ అని, అనాధలకు,వృద్ధులకు, అన్నవితరణ చేయటం, పుణ్య కార్యమనిఅన్నారు, ప్రతి ఒక్కరూ జన్మదిన వేడుకలు అనాధాశ్రమంలో జరుపుకోవడం, చాలాసంతోషకరమని, ప్రతి ఒక్కరూ వృధాగా ఖర్చులు పెట్టకుండా,వృద్ధులకు, అనాధలకు, చేయూత నిస్తూఆర్థిక సహకారంచేయాలని, ఈసందర్భంగా వారు కోరారు. బొజ్జగాని నాగలక్ష్మి, కి ఆశ్రమంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలియజేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈకార్యక్రమంలో నాగరాణి, రమాదేవి, జి విశ్వేశ్వర రావు, మల్లికార్జున్, మహేష్, ఎల్లమ్మ, ప్రవీణ్, విజయలక్ష్మి, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 22:**

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ యాదమ్మ, గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామంలో అశ్రీత స్వచ్ఛంధ సంస్థ-జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారం తో బాల్య వివాహల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన "బాల్య వివాహ విముక్తు" ప్రచార రథం కార్యక్రమంలో సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నేటికీ ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని,బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకుస్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం కృషి చేస్తున్నాయని అన్నారు. సమాజంలో మరింత చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్తు భారత్ కాంపెయిన్ లో భాగంగా "అశ్రీత సంస్థ- జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" సహకారంతో "బాల్య వివాహ విముక్తారథయాత్ర"చేపట్టడంఅభినందనందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఉషారాణి, ,ప్రమీల,అశ్విత ఎన్జీవో ధనమ్మ, డిసిపియు సిబ్బంది రేవతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ

- సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22**

మునగాల:కోదాడ టౌన్ వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కోదాడ మున్సిపాలిటీ లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ములకలపల్లి రాములు బుధవారం స్థానిక కోదాడ పట్టణం సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కర్ణకోటి నవీన్ అధ్యక్షతన జరిగింది, ఈయొక్కసమావేశానికి హాజరై న ములకలపల్లి రాములు మాట్లాడుతూ, ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని ఎన్నికల బారిలో పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు కోదాడ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సిపిఎం బరి లో నిలుస్తుందని ఆయన తెలిపారు, పేదల కోసం పేద ప్రజలకోసం అనునిత్యం ప్రజాఉద్యమాలు నిర్వహించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు మెదరమట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు వి నారాయణ, కోదాడ సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు,పట్టణకమిటీసభ్యులు కుక్కడపు నళిని, గొర్రె ముచ్చు మరియన్న, నక్క గోపి, పాప చారి, జంగపల్లి శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల పని దినాలు అమలు చేయాల్సిందే బ్యాంకు ఉద్యోగుల డిమాండ్

- ఐదు రోజుల పని దినాల అమలుకై కోదాడలో బ్యాంకు ఉద్యోగుల బైక్ ర్యాలీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22**

మునగాల:ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. గురువారం సాయంత్రం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఞదీ×) ప్రధాన శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, సిబ్బంది పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఐదు రోజుల పని దినాల డిమాండ్ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, వెంకటరత్నం, ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్ రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్నారు.




# అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం మహాసభలను జయప్రదం చేయండి

- ఐద్వా రాష్ట్రకమిటీసభ్యులు జూలకంటి విజయలక్ష్మి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22**

మునగాల :- అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) 14వ జాతీయ మహాసభలు ఈనెల 25 నుండి 28 తేదీలలో హైదరాబాదులో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మండల కమిటీ సమావేశంలో మహిళలకు పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవనంలో బచ్చలకూర మంగమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐద్వా మండల కమిటీ సమావేశంలో జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 25న హైదరాబాదులో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ మండలం నుండి ఇంటికో మహిళా ఊరుకో బండి తరలి రావాలని కోరినారు. నాలుగు రోజులపాటు జరుగుతాయని దేశవ్యాప్తంగా సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ మహిళా ఉద్యమాలకు దిశనిర్దేశం చేయనున్నదని తెలిపినారు. కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్లు, క్రోసించ నిరోధక చట్టం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు అనేక హక్కుల కోసం మహోతరమైన పోరాటాలు చేసింది సాధించుకుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వామండల అధ్యక్షురాలు బచ్చలకూర మంగమ్మ, ఎస్కే ఖాజా బి, ఝాన్సీ, ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

- సర్పంచుల అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాదాల నివారణలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలి
- వాటర్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసులు"రాజ్ మహమ్మద్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22**

మునగాల:కోదాడపట్టణంలోని కేఆర్ఆర్ కళాశాలలో సర్పంచులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా మోటార్ వాహన తనిఖీ అధికారులు (ఎంవీఐ) శ్రీనివాసులు, రాజ్ మహమ్మద్ లు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని కోరారు. రవాణా శాఖ చట్టాలు, ట్రాఫిక్ నిబంధనల పట్ల గ్రామాల్లోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై యువతను చైతన్యపరచాలన్నారు. గ్రామ సభల ద్వారా రోడ్డు భద్రతపై చర్చించాలని వారు కోరారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడంలో సర్పంచులు చొరవ చూపాలని సూచించారు. రోడ్డు ప్రమాద రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది మరియు సర్పంచులు పాల్గొన్నారు.




# గోమారం రాజిరెడ్డి కి నివాళులర్పించిన కూన శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

గాజులరామారం వాస్తవ్యులు శ్రీ గోమారం రాజిరెడ్డి గారి దశదిన కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజి రెడ్డి మృదుస్వభావి, స్నేహశీలి, మంచి మనసున్న వ్యక్తి అని ఆయన మరణం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ శ్రీను, కూన రాఘవేంద్ర గౌడ్, యాం సాగర్, నవీన్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రాజపురం లో 'టీబీ ముక్త భారత్ అభియాన్' వైద్య శిబిరం

భారతదేశాన్ని క్షయ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'టీబీ ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగం గా, అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం (నరసాపురం) గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు,ఈ శిబిరాన్ని గ్రామ ఉప సర్పంచ్ నర్సారెడ్డి ప్రారంభించారు,

**మొబైల్ ఎక్స్-రే ద్వారా పరీక్షలు:**

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగింది.,అత్యాధునిక మొబైల్ ఎక్స్-రే మెషిన్ ద్వారా పంచాయతీ పరిధిలో మొత్తం 96 మందికి ఎక్స్-రే పరీక్షలు నిర్వహించగా, అందులో 12మందిని ప్రాథమికంగా టీబీ అనుమానిత కేసులుగా గుర్తించినట్లు డాక్టర్ ప్రియాంక తెలిపారు,టీబీ ప్రధాన

**లక్షణాలు ఇవే:**

ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రజలు ఈ క్రింది లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు:

-రెండు వారాలకు పైగా తగ్గని దగ్గు.లిసాయంత్రం వేళల్లో స్వల్పంగా జ్వరం రావడం.

– ఆకలి తగ్గడం మరియు బరువు తగ్గడం.

– రాత్రిపూట చెమటలు పట్టడం.

– దగ్గినప్పుడు కళ్ళెలో రక్తం పడటం లేదా ఛాతిలో నొప్పి రావడం.

**తదుపరి చికిత్స:**

అనుమానిత లక్షణాలు ఉన్న వారికి కళ్ళె (హజూబ్‌బఎ) మరియు రక్త పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి



ప్రభుత్వం తరపున ఉచితంగా చికిత్స, మందులు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు,నిక్షయ్ పోర్టల్ ద్వారా రోగులకు పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ 1000 ఆర్థిక సహాయం కూడా అందిస్తుందని వివరించారు,ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ నర్సా రెడ్డి,డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది ్రాసిబీ ఎస్తేర్ రాణి, జయలక్ష్మి, ఱా ప్రకాశరావు, మొబైల్ టెక్నిసియన్ సాయి కృష్ణ వాణి. పుష్ప రాజ్యం మరియు ఆశా కార్యకర్తలు రమాదేవి, స్వరూప సుభద్ర, ఉమా పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది

- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ పజా ప్రభుత్వ లక్ష్యం.
- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం దామెర ఆత్మకూరు మండలాల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మరియు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామెర మండల కేంద్రానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు 56 లక్షల 6 వేల 496 రూ విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 20 మంది లబ్ధిదారులకు 8 లక్షల 20వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రం లోని 39 మంది లబ్ధిదారులకు 39 లక్షల 4 వేల 524 రూ విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు 49 మంది లబ్ధిదారులకు 19 లక్షల 85 వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక



రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# కాలిబాట నుండి కార్ల వరకు

## - ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాకా

- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో



మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 2 వందల 51 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు. థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.

**బుకింగ్ వివరాలు:**

ఫోన్: 9676320139, 8530004309, 7660939509ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సం పత్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రవి చందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# జక్కులొద్దీ మైనార్టీ గురుకుల క్యాలెండర్ ఆవిష్కరణ

- మైనార్టీ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త**

జక్కులొద్దీ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో గురువారం మైనార్టీ గురుకుల క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ రెసిడెన్షియల్ (టీఎంఆర్ఐఎస్) చైర్మన్ ఫైమ్ ఖురేషిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.202627 విద్యా సంవత్సరంలో మైనార్టీ విద్యార్థులు అధిక సంఖ్యలో మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని ఆయన కోరారు. గురుకులాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల మానసిక వికాసానికి అనుగుణంగా పాఠశాలలను నిర్వహిస్తున్నారని తెలిపారు.ఉచిత వసతి,



భోజన సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలను మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తమకు తెలిసిన విద్యార్థులను కూడా గురుకులాల్లో చేర్చేలా ప్రోత్సహించాలని మహమ్మద్ ఆయుబ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కమలుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ఆరేళ్ల రవి, అయితే క్రాంతి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మాటలకంటే చెర్యలతో ప్రజల సమస్యలు పరిష్కారం

## - ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.

# భక్త రామదాసు కు పట్టు వస్త్రాలు సమర్పించిన పదవతరం వంశికులు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భక్త రామదాసు జయంతి సందర్భంగా భక్త రామదాసు పదోతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతులు ప్రతి సంవత్సరం భక్త రామదాసు కి పట్టు వస్త్రం లు సమర్పిస్తారు,... ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీల వెంకటలక్ష్మి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంగువ రామకృష్ణ ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రెండ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గండికోట వెంకటలక్ష్మి పూజారి రమేష్ కంచర్ల శ్రీనివాస్ రావు కి దంపతులను సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, గండికోట వెంకటలక్ష్మి ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమం లో తుపారాణి మధుసూదనాచార్యులు, 9వ వార్డు మెంబర్ సామల కోటేశ్వరరావు, కూరాకుల నాగేశ్వర రావు, పసుపులేటి ఉపేందర్, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా రంగసాయ పేట రామాలయ బొడ్రాయి ద్వితీయ వేడుకలు

- ప్రతిష్టా పూరి భూలక్ష్మి, శ్రీలక్ష్మి దేవతల మూలమంత్ర యాగం తో పాటు ప్రత్యేక పూజలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని రంగసాయ పేట రామాలయం బొడ్రాయి ద్వితీయ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతిష్ట పూరి గ్రామ భూలక్ష్మి శ్రీలక్ష్మి దేవత మూలమంత్ర యాగము తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఋషి నంద ట్రస్ట్ వ్యవస్థాపకులు కొల్లూరు యోగానంద దంపతుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులు వెల్దదే నరసింహమూర్తి, ప్రభాకర శాస్త్రి, భార్గవ శర్మ, ప్రదీప్ శర్మ ఫణి కిరణ్, హిమాలయ అర్చకులు శ్రీధర చార్యులు పర్యవేక్షణలో యగాకృతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు యోగానంద్ స్వరూప దంపతులు, కొల్లూరు శ్రీనివాస్ జ్యోతి దంపతులు, నాగవల్లి శ్రీ సత్యనారాయణ కొడిపాక మధు, రాంబాబు, జగన్, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో మరుగు దొడ్లు, తలుపుల ఏర్పాటు

- మార్కండేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరమ్మతు పనులకు శ్రీకారం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మార్కండేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ములుగు రోడ్డులోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో నాలుగు మరుగుదొడ్లను పూర్తిగా పునరుద్ధరించడంతో పాటు, నాలుగు కొత్త తలుపులు ఏర్పాటు చేశారు. మరో రెండు మరుగుదొడ్లలో పరిశుభ్రత మెరుగుదల పనులు చేపట్టారు. వృద్ధులకు సురక్షితమైన, శుభ్రమైన గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా 8 ట్యాపులతో ప్రత్యేక వాష్ ఏరియా నిర్మాణం, అదనంగా సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తులు, సరైన పైపు కనెక్షన్లు, టైల్స్ అమరిక, సింకుల మరమ్మత్తులు, అలాగే 18 ట్యాపుల మార్పిడి తదితర కీలకమైన పారిశుధ్య పనులను చేపట్టారు. పునరుద్ధరించిన ఈ సదుపాయాలను వరంగల్ శారదా హైస్కూల్ ప్రిన్సిపాల్ జి.సురేష్, ఎయిర్ వెటరన్ కోటి ఫౌండేషన్ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిషోర్, శ్రీదేవి, విజయలక్ష్మి, జ్యోతి, మాధవి, స్వయంకృషి వృద్ధాశ్రమం ఇన్‌చార్జి శుభ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

## - పట్టుబడ్డ 270మందికి జైలు శిక్ష

**హైదరాబాద్,జనవరి 22 నీలగిరి వార్త**

2026 న్యూ ఇయర్ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవర్‌లో పట్టుబడిన వారిలో 270 మందికి జైలు శిక్ష విధించారు. 2025 డిసెంబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వందలాది మంది పట్టుబడ్డారు. ఈ కేసుల్లో విచారణ చేపట్టిన నగరంలోని పలు న్యాయస్థానాలు మొత్తం 270 మందికి జైలు శిక్ష విధిస్తూ తీర్పులు వెలువరించాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన నిందితుల వివరాలను వారి కార్యాలయాలు, కళాశాలలకు పంపిస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సిఫారసులు చేస్తున్నట్లు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ స్పష్టం చేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# టియూడబ్ల్యూజే (ఐజేయూ) డైరీని ఆవిష్కరించిన

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నేడు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం వరంగల్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాజానికి మధ్యలో వారదిగా ఉన్న జర్నలిజం పాత్ర గొప్పది. ఇందులో మెరుగైన జర్నలిజం కోసం యూనియన్ల భాద్యత మరి గొప్పదని వ్యా ఖ్యానించారు. ఈరోజు తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు ఇంతటి సుదీర్ఘ చరిత్ర కల్గిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సేవలు సమాజానికి మరింతగా దోహాదపడాలన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ సత్యశారద తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ కుమార్, చింత నూరి రాజు, బాదవత్ బాలాజీ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్షులు కందుల శ్రీధర్, జిల్లా నాయకులు పిన్న శివకుమార్, మహేష్ కుమార్ లు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొన్న కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి వ్యాసరచన పోటీలలో, వివిధ విభాగాలలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న పి. సాత్విక, ఏన్ నందిని, వి నిత్యశ్రీ జిల్లా స్థాయిలో మొదటి స్థానాలు సాధించడం జరిగింది వీరు రాష్ట్రస్థాయిలో ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొనడం జరిగింది వీరికి జనవరి 26 నాడు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు అనంతరం చిన్న జీయర్ స్వామి శిష్యుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ని అందుకోవడం జరిగింది ఈ విద్యార్థులను కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా తదితరులు అభినందించారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ బిఆర్ఎస్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం భగవంతరావునగర్ కు చెందిన టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్ రవి మధు తండ్రి వాసాల ఆనందం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు మాదాడి గజానంద రావు, మాజీ కౌన్సిలర్లు గోలీ మహేష్, నిమ్మశెట్టి విజయ్, నాయకులు చేపూరి రవీందర్, పులి రాంబాబు, రమణ, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్ గౌడ్, కటకం మల్లేశం, పెద్ది రాజు ప్రేమ్ చారి, రఫీ, తదితరులు ఉన్నారు.



# బ్యాంకుల్లో ఐదురోజుల పని విధానానికి డిమాండ్

- 27న బ్యాంక్ ఉద్యోగ సంఘాల సమ్మె

హైదరాబాద్,జనవరి 22 నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలుహెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల్ఐసీ), జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(జిఐసి) వంటి సంస్థలలో కొనసాగుతున్న విధంగా తమకు 5 రోజులను అమలు చేయాలని గత 15 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి రోజు 42 నిమిషాలు అధికంగా పనిచేస్తామని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ సెక్టార్(ఃజీనీతినిణ ఃూ।ఇఃబినీస)లో పనిచేస్తున్న వారు సామాజిక జీవితానికి దూరం అవుతున్నందున ఈ విధానాన్ని అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పని దినాలను తప్పనిసరిగా అమలు చేయాలని గత ఏడాది మార్చి 24, 25 తేదీలలో రెండు రోజుల సమ్మెకు పిలుపునివ్వడంతో అమలు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆంజనేయ ప్రసాద్ గుర్తు చేశారు. 9 నెలలుగా తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్‌లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, అధికార ప్రతినిధి శేఖర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఒక సంస్థ ద్వారా ఇల్లు నిర్మించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. గత పాలకుల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ప్రజలందరికీ న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.



తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తున్నారని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఆయుబ్ తెలిపారు.

# 40వ డివిజన్లో కొత్త కాలనీలకు మిషన్ భగీరథ నీళ్లను అందజేస్తాం

- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కొత్తగా వెలుస్తున్న కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు త్వరలో అందించడానికి కృషి చేస్తానని 40వ డివిజన్ కార్పొరేటర్శ్రీ మరుపల్ల రవి అన్నారు గురువారం రోజున మంకీ ఫుడ్ కోర్ట్ ఉప్ప రోని కుంట మంగలి కాలనీలలో కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రజలతో కలిసి మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను గుర్తించినారు మంకీ ఫుట్ కోర్టు ఉప్పరోనికుంట ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఫ్లోరైడ్ వాటర్ తో బాధపడుతున్నామని అనారోగ్యాన్ని గురి కావాల్సి వస్తుందని తల వెంట్రుకలు రాలిపోతుందని కార్పోరేటర్ మరుపల్ల రవికి తెలుపగా వెంటనే స్పందించి కార్పొరేటర్ మాట్లాడుతూ కొద్ది రోజులలో ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు అందించడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన తెలిపినారు దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు మేయర్ గుండు సుధారాణి కమిషనర్ బాజ్పాయ్ ల చొరవతో నూతనంగా వెలుస్తున్న కాలనీలకు మంచినీరు అందించుటకు మంకీ ఫుడ్ కోర్ట్ వద్ద నూతనంగా 14 కోట్ల రూపాయల నిధుల తో ట్యాంక్ నిర్మాణం చేపట్టడం కొరకు అధికారులు ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు రిజర్వాయర్ పనులు కొన్ని నెలల్లో కార్యరూపం దాల్చే అవకాశం



ఉందన్నారు ఇట్టి కార్యక్రమంలో కాలనీ నాయకులు చుంచ పాపయ్య శ్రీపాద హరిప్రసాద్ శ్రీకాంత్ రెడ్డి బొద్దుల పురుషోత్తం మారపాక ముఖేష్ చిరంజీవి సురేష్ వనం కుమార్ మరుపల్ల గౌతం ఆవునూరి రమేష్ సుధాకర్ నాగపురి రవిచంద్ర మండకోటేశ్వర్ కటకం రాధిక ఉల్లి కవిత గుళ్ళపల్లి కరుణ మాసాడి స్వాతి పద్మ సప్న శ్రీపాద స్వప్న కుసుమ నివేదిత ఆదాం రమేష్ లు ఉన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- పేదలు,నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో గ్రామ సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్ అధ్యక్షతన గురువారం గ్రామానికి చెందిన తంగేళ్ల సారయ్య కు అత్యవసర చికిత్స కోసం సీఎం సహాయనిది మంజూరైన 39వేల రూపాయల చెక్కును లబ్ధిదారునికి విలువైన చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పేదలు, నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల కష్టాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని మండలంలోని అభివృద్ధి కోసం నిరంతరం



పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్,మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి,రావుల రమేష్, మాజీ ఉప సర్పంచ్ ముచ్చ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రావుల లక్ష్మణ్, రావుల వీరయ్య,కుక్కల ఓదెలు, ఆరేపల్లి ప్రభాకర్, ఘనబోయిన తిరుపతి, స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# "స్థానికులకే ఉద్యోగాల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలి

- భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లో స్థానిక యువతీ యువకులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ స్థాపించడం హర్షణీయమైన విషయమని అన్నారు అయితే పరిశ్రమల వల్ల కలిగే ఉపాధి అవకాశాల్లో స్థానిక యువతకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు ఉద్యోగాల కోసం బయట ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి స్థానిక యువతకు ఉండకూడదని వారి విద్యార్హతలు నైపుణ్యాలను బట్టి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యంపై ఉందని ఆయన పేర్కొన్నారు స్థానికులకు ఉద్యోగాలు లభిస్తేనే పరిశ్రమలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు ప్రత్యేక చొరవ తీసుకుని కంపెనీ యాజమాన్యంతో చర్చించి ఎల్కతుర్తి మండలానికి చెందిన యువతీ యువకులకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే పరిశ్రమల స్థాపనకు ప్రజల మద్దతు మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల సీనియర్ నాయకులు మండల మోర్చాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ గురువారం నాటికి ముగిసాయి. పట్టణంలోని నజీర్ సౌండ్స్ అండ్ లైట్స్ డెకరేషన్స్, జిల్లాకు చెందిన ప్రముఖ అంజనీపుత్ర రియల్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా సింగరేణి హై స్కూల్ విద్యార్థులు నిలిచారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్లో మండలంలోని తొమ్మిది పాఠశాల జట్లు పాల్గొన్నాయి. గురువారం ఉదయం జరిగిన ఫైనల్స్ లో సింగరేణి హై స్కూల్ మరియు హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నడుమ పోటాపోటీలో సింగరేణి హై స్కూల్ విద్యార్థులు విజేతలుగా, రన్నర్ గా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, సింగరేణి పర్సనల్ పీవో, వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కార్తీక్ చేతులు మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పురుషోత్తం, రాం వేణు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు సమీర్, గుల్షన్, చంటి, శీను, ప్రసాద్, ఖలీల్, హబీబ్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏ ఎస్ పి చైతన్య రెడ్డి

**- వినాయక నగర్ కాలనీ ప్రజలను అభినందించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి...**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో వినాయక నగర్ కాలనీలో సీసీ కెమెరాలు చైతన్య రెడ్డి ప్రారంభించడం జరిగింది ఏ ఎస్ పి చైతన్య రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులందరూ ఇంటికి తల 1500 రూపాయలు కలెక్ట్ చేసుకొని సొంతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం ప్రతి కాలనీ తమ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు. సీఐ నరహరి సహకారంతో సీసీ కెమెరాలును ఏర్పాటు చేసుకోవడం జరిగింది సిఐ గారు మాట్లాడుతూ చెప్పగానే స్పందించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నందుకు కాలనీవాసులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ప్రస్తుతం 12 కెమెరాలను కాలనీలో ఏర్పరచడం జరిగింది రెండో విడతలో ఇంకొక 20 కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని కాలనీ వాసుల అందరి సహకారంతో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది వినాయక నగర్ కాలనీలో ఏ కార్యక్రమమైనా అందరూ కలిసి నిర్వహించడం వల్ల అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నామని కాలనీ అధ్యక్షులు చింతల లింగం చెప్పారు ఈ కార్యక్రమంలో కాలనీ కోశాధికారి డాక్టర్ ఏ. సునీల్ కుమార్ కాలనీ ప్రధాన కార్యదర్శి షాదుల్లా, అడ్వకేట్ తిరుపతి, రామకృష్ణ రాజు,రంజిత్, కే శ్రీనివాస్, నరేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కమలాకర్ రెడ్డి, రిపోర్టర్ సంజీవ్, నరసయ్య, దత్తు ప్రవీణ్ రమేష్ శ్రీనివాస్ పొన్నాల, కిషన్, స్వామి మరియు మహిళలు పాల్గొన్నారు.



# ఇందూరు తో ముగిసిన హెచ్. గంగారం బంధం

**- పేరెన్నికగన్న వస్త్ర వ్యాపారానికి ముగింపు!!**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హెచ్. గంగారం అంటే అందరికీ గుర్తొచ్చేది నిజామాబాద్. నిజామాబాద్ అంటే హెచ్. గంగారాం. హెచ్. గంగారామంటే నిజామాబాద్‌గా అలా ఉండేది దీని పేరు. ఆ పేరే ఓ బ్రాండ్. నిజామాబాద్‌తో దశాబ్దాల చరిత్ర దానికి. ఇక్కడి ఇందూరు ప్రజలతో పెనవేసుకున్న బంధం అనుబంధం దానిది. అది నిన్నటి దాకా కొనసాగింది. ఇకపై ఆ పేరు వినపడదు. కనబడదు. నిజామాబాద్‌తో ఇక ఆ బంధం బంద్ అయిపోయింది. మారిన మార్కెట్ పరిస్థితులనవచ్చు, వస్త్ర వ్యాపారంలో పెరిగిన పోటీ కావొచ్చు, కాలనుగుణంగా నడుస్తున్న ట్రెండ్‌కను గుణంగా ఫాలో కాకపోవడమూ కావొచ్చు కారణమేదైనా కానీ ఆ పేరెన్నికగన్న చరిత్ర లిఖించుకున్న హెచ్. గంగారం ఇపుడు తెరమరుగైంది. ఆ దుకాణాన్ని మూసేశారు. పేరు మార్చి అనఘా అని పెట్టినా అది మనసలేకపోయింది. జిల్లా కేంద్రంలోని ఆ వ్యాపార సముదాయ భవనాన్ని అమ్మేశారు. దీన్ని చెన్నై షాపింగ్ మాల్ మేనేజ్‌మెంట్ తీసుకున్నది. త్వరలో ఆర్.ఎస్. బ్రదర్స్ పేరుతో ఇక్కడ బ్రాంచీ తెరవనుంది. కానీ ఈ వార్త కొంచెం బాధనిపించేదే. కాలమెప్పుడూ ఒకలా ఉండదు. తీపి జ్ఞాపకాలు మిగుల్చుతుంది. చేదు గురుతులు వదులుతుంది. ఇదీ అలాంటిదే అనుకోవాలి. ప్రేమించు కుందాం రా సినిమాలోని ఓ పస్తైపో తుంది బాబు పాటను పేరడీ చేసి ధరలు తక్కువ.. క్వాలిటీ ఎక్కువ హెచ్. గంగారామండీ బాబు.. అనే పాట కూడా ఓ తీపి గురుతే ఇందూరు వాసులకు.




# త్రాగునీటి సమస్యపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కలెక్టర్

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

వేసవికాలంలో తాగునీటి కామారెడ్డి జిల్లాలో గురువారంత్రాగునీటి సరఫరా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి.అత్యవసర సేవలు, సొల్యూలు, సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1916 కు కాల్ చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తాగునీటి సరఫరా – వేసవి కార్యాచరణ ప్రణాళిక, కంపోస్ట్ షెడ్ వాడకంనర్సరీ, తోటల పెంపకం మరియు ఆస్తుల నిర్వహణ, ఇందిరమ్మ ఇల్లు, పారిశుద్ధ్యం, పన్ను వసూలు (ఇజడీ), జజ ఛార్జీల చెల్లింపు (ట్రాక్టర్ ఇఎంఐ చెల్లింపు తదితర ఎజెండా అంశాల పై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గ్రామ వీడీ, జజులు/ జజులు వీడీలు, హౌసింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఎజెండా అంశాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే వేసవి ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్నారు. మండలాలలో ఈ నెలాఖరు లోపల మండల అధికారులు, సర్పంచ్ లతో సమావేశం జరుపుకొని తేది:01-02-2026 నుండి తేది:20-02-2026 వరకు వివిధ గ్రామ వారీగా స్పెషల్ డ్రైవ్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని గ్రామంలో వార్డుల వారీగా బోర్లు, హ్యాండ్ పంప్ లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు పైప్ లైన్ లు పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పని చేయని మోటార్లు, పైప్ లైన్ లీకేజీలు, బ్రేక్ డౌన్ లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయాలని , త్రాగు నీటి ట్యాంక్ లను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అద్దె బోర్లు, ప్రత్యామ్నాయంగా నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. త్రాగు నీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల లో మద్నూర్ 75 శాతం పూర్తి చేసుకుందని, జిల్లాలో మొదటి స్థానం లో ఉందని, మిగతా 25 శాతం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి ప్లాంటేషన్, తదితర వాటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మదన్ మోహన్ (లోకల్ బాడీ), ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఇ. రాజేందర్ కుమార్, జడ్.పి. సి.ఇ.ఓ. చందన్ నాయక్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఇ.ఇ. లు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిచే కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.




# బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం

**- భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బహుజనసేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం చేర్చాలనే లక్ష్యంతో గత మూడు సంవత్సరాలుగా భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ముద్రించిన భారత రాజ్యాంగం ముఖ్య అంశాల పుస్తకాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించడం అభినందనీయమని అన్నారు. దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని, అందులో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలను తెలుసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బహుజనసేన ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక ఆయుధమని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా బహుజనులు, అణగారిన వర్గాలు రాజ్యాంగాన్ని చదివి తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడబడినప్పుడే దేశ ప్రజాస్వామ్యం బలపడుతుందని, అందుకే ఇంటింటికీ రాజ్యాంగం చేరేలా బహుజనసేన నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్, బొడ్డు మహేందర్, సుంకరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలను భద్రంగా బాధ్యతతో నడపాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు**

**- హాజరైన ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**- తిప్పాపూర్ బస్ స్టాండ్ నుండి కోరుట్ల బస్ స్టాండ్ వరకు స్వయంగా ఆటో నడిపిన విప్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో గురువారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్ధం చేసిన బెలూన్లను శాంతి కపోతాలను ఎగురవేశారు. రోడ్డు భద్రతకు సంబంధించిన స్టిక్కర్లను వాహనాలకు అతికించారు. అనంతరం తిప్పాపూర్ బస్ స్టాండ్ కోరుట్ల బస్ స్టాండ్ వరకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా ఆటో నడుపుతూ వెళ్లారురాష్ట్రంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా వేములవాడ నియోజకవర్గంలో వేములవాడ ఆటో యూనియన్ నిర్వహించిన ఆటో ర్యాలీ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కరీమా అగ్రవాల్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్డీవో మెంబెర్ సంగీతం శ్రీనాథ్ డీటీఓ లక్ష్మణ్ ఎంవీఐ వంశీ ఎస్పీ మహేష్ బి.గీతే ఏఎస్పీ డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.













# రక్తదాతలు..ప్రాణదాతలే 26 మంది రక్తదానం

**- రక్తదాతలను అభినందించిన బిక్నూర్ సిఐ సంపత్ కుమార్**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

బిక్నూర్ మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వైద్యరంగం ఎంతగా అభివృద్ధి చెందిన రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) చేస్తున్న సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రానున్న రోజుల్లోనే మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను,లంచ్ బాక్స్ లను అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్లు ప్రకాష్,దుర్గా ప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్ప వెంకటేష్,ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్,జిల్లా ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ లు పాల్గొనడం జరిగింది.






# BLTU నుండి Citu యూనియన్ లో చేరిన ప్యాకింగ్ కార్మికులు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

కామారెడ్డి జిల్లా లోని రాహుల్ బీడీ కంపెనీ (దీపక్ బీడీ కంపెనీ) ప్యాకర్స్ 11 మంది ప్యాకింగ్ కార్మికులు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కొక్కుల సత్యం సమక్షంలో సిఐటియు లో చేరడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా యజమాన్యం అనేక ఇబ్బందులు పెట్టిన ఎవరు పట్టించుకోక సమస్యని చెప్పినప్పుడల్లా ఏదో ఒక సాకు చెప్పు దాటివేయడం వలన కార్మికులు సిఐటియు చేస్తున్న కార్యక్రమాలు పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు లో చేరారు ఈ కార్యక్రమంలో ప్యాకర్స్ ఎండి ఖదీర్ బాలకిషన్ జగదీష్ జీవన్ నర్సింలు శ్రీనివాస్ స్వామి మల్లయ్య రాజం తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్ లో సమ్మక్క సారలమ్మ ప్రాణ ప్రతిష్ట

**- మల్కాపూర్ గ్రామస్తుల సహాయ సహకారం ..**

**- సమ్మక్క సారలమ్మ కమిటీ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ ..**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ పట్టణంలో కొత్తపల్లి మండలం మల్కాపూర్ , లక్ష్మీపూర్ ,16 వ డివిజన్ లో కొంగు బంగారం సమ్మక్క ,సారలమ్మ జాతర కోసం ఏర్పాటు చేసిన గ్రామస్తులు బుధవారం రోజున ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. మేడారం నుంచి వచ్చిన పూజారులు కుంకుమ, నైవేద్య పూజలు, నిర్వహించి ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. సమ్మక్క సారలమ్మ కమిటీ అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ .. సమ్మక్క సారలమ్మ త్యాగాన్ని స్మరించుకోవడం ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారంలో అతిపెద్ద గిరిజన జాతర జరుగుతుంది.మా16వ డివిజన్ మల్కాపూర్, లక్ష్మీపూర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు దగ్గరలోనే సమ్మక్క సారలమ్మ ప్రాణ ప్రతిష్ట చేయటం అదృష్టంగా భావిస్తున్నారు. అని గ్రామస్తులు అంటున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి, పోచయ్య, కాసారపు శ్రీనివాస్ ,కాసారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 22 :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీఓఏ) పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరపు క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ప్రజాపరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వారి సేవలు అభినందనీయమన్నారు. క్యాలెండర్ రూపకల్పనలో ప్రభుత్వ కార్యక్రమాలు, ముఖ్యమైన తేదీలు ప్రతిబింబించేలా రూపొందించినట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు సంఘ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఓఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, కార్యదర్శి లెంకల బ్రహ్మానందరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. అలివేణి, ఉపాధ్యక్షులు వై. కుమార్, ఎండి సాజిద్ అలీ, డాక్టర్ డి. రాజు, సంయుక్త కార్యదర్శులు గొడిశల శ్రీనివాస్, పల్లాటి శ్రీనివాస్, అలేఖ్య, కార్యాలయ కార్యదర్శి వెంగళ రవీంద్రనాథ్, క్రీడల కార్యదర్శి మండల రవీందర్, కార్యవర్గ సభ్యులు కుమారి కొత్తూరి సింధూరి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భీమేశ్వరాలయం నందు 12 రోజుల హుండీ ఆదాయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హుండీ ఆదాయంరూ. 1 కోటి 92 లక్షల 95 వేల 709 (₹1,92,95,709)బంగారం, వెండి మిశ్రమ బంగారం : 69 గ్రాములు మిశ్రమ వెండి : 05 కిలోల 500 గ్రాములుహుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి ఏఈఓలు, పర్యవేక్షకులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు మరియు ఆలయ సిబ్బంది తో పాటు శివరామకృష్ణ భజన మండలి వారు హుండీ వెంపకము లో పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ బిఅర్ఎస్ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన వారాల శ్రీనివాస్ తల్లి రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు మాదాడి గజానంద రావు, మాజీ కౌన్సిలర్లు గోలీ మహేష్, నిమ్మశెట్టి విజయ్, నాయకులు చేపూరి రవీందర్, పులి రాంబాబు, రమణ, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్ గౌడ్, కటకం మల్లేశం, పెద్ది రాజు, ప్రేమ్ చారి, రఫీ, తదితరులు ఉన్నారు.





# గోద్రేజ్ ఛైర్మన్‌తో తెలంగాణ మంత్రుల భేటీ

- ఫ్యూచర్ సిటీలో హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చ
- హైదరాబాద్ సందర్శించాలని కోరి శ్రీధర్ బాబు

**దావోస్,జనవరి 22 నీలగిరి వార్త**

ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రేజ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం, హైదరాబాద్‌లో ఉన్న గోద్రేజ్ క్రీమ్‌లైన్ డెయిరీ ప్లాంట్‌ను రూ.150 కోట్ల పెట్టుబడితో విస్తరించే అవకాశాలపై చర్చించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నివాస ప్రాంతంలో భారీ గృహ నిర్మాణాల ప్రాజెక్టులు చేపట్టే అంశంపై మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో మౌలిక వసతులు ముఖ్యంగా స్కూళ్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం ప్రభుత్వానికీ, సంస్థకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. నాదిర్ గోద్రేజ్‌ను హైదరాబాద్‌కు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మంచి రవి

- టిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్స్. సర్పంచ్‌లు నాయకులు చేరిక....
- 9సార్లు హౌసింగ్ బోర్డ్ ఆర్యవైశ్య సంగం అధ్యక్షునిగా ఏకగ్రీవం ఎన్నిక...

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీళ్లగిరి వార్త**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచి రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచి రవి మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డ్ కాలనీకి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి నావంతు సేవ చేయాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరాను అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని మరియు రాబోయే రోజుల్లో హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అందరి సహకారంతో హౌసింగ్ బోర్డ్ కాలనీ కామారెడ్డి లో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాగే కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా మాజీ కౌన్సిలర్ నిట్టు కృష్ణమోహన్ రావు సహాయసహకారాలు మరియు అభివృద్ధి చేశారు. నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజామాజీకౌన్సిలర్ నిట్టుకృష్ణమోహన్ రావు. ముప్పరపుఆనంద్. మాజీ సర్పంచ్ నిట్టువెంకట్రావు. ముధం నవీన్ కుమార్. పిసిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుల రిమాండ్

- గంజాయి తాగుడికి అలవాటు పడి ఇళ్లల్లో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు
- 50 గ్రాముల గంజాయి, 11 గ్రాముల బంగారం మరియు 160 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వివరాలు వెల్లడించిన వేములవాడ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫీస్ పోలీస్ రుత్విక్ సాయి ఐ పి ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల మరియు ఫాజుల్ నగర్ గ్రామంలో గత శనివారము రాత్రి జరిగిన దొంగతనంలో నిందితులను పట్టుకొని రిమాండ్కు పంపినట్టు వేములవాడ ఏ ఎస్పి రిత్విక్ సాయి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ మాట్లాడుతూ శనివారం రాత్రి వట్టెంల కు చెందిన ఎగుర్ల హరిణి మరియు ఫాజుల్ నగర్ కి చెందిన ఏడుమ్యాకల లాస్య శ్రీ మరియు చిన్న లచ్చయ్య ఇంటికి తాళం వేసి వున్న ఈ 3 ఇళ్లలో దొంగతనం జరుగగా మరియు అదేవిధంగా వేములవాడ సాయినగర్, ఇస్లాం నగర్ లో కూడా తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనం జరుగగా పోలీస్ వారు కేసు నమోదు చేసి ఆధారాలు సేకరించి వేగంగా నిందితులను పట్టుకొని ఈ రోజు రిమాండ్ కి పంపటం జరిగింది అని, ఇద్దరు నిందితులు అయిన ఆడెపు రవికుమార్ ఏచోర్ రవి తండ్రి శ్రీనివాస్, వయసు 25 సంవత్సరాలు, కులం పద్మశాలి, బివై నగర్ సిరిసిల్ల మరియు ఎనుగందుల పవన్ చందు



తండ్రి రమేష్, 25 సంవత్సరాలు, కులం పద్మశాలి, గుల్లపేట జగిత్యాల జిల్లా ప్రస్తుతం వేములవాడకి చెందిన ఇద్దరు నిందితుల వద్ద నుండి దొంగలించబడిన బంగారం, వెండి వస్తువులను మరియు గంజాయి కూడా స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ కేసు లో సిరిసిల్ల కి చెందిన వంశీ కృష్ణ పరారీ లో ఉన్నాడు నిందితులను పట్టుకోవడం లో ప్రతిభ కనబరచిన తిరుపతి సతీష్ కానిస్టేబుల్ ను ఏఎస్పీ అభినందించారు. ఏఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్ ఎస్ఐ వెంకట్రాజం పోలీస్ సిబ్బంది తదితరులు వున్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో 4 రోజుల నవజాత శిశువు మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ల నిర్లక్ష్యంతో నాలుగు రోజుల నవజాత శిశువు మృతి చెందిన ఘటన కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బంధువుల వివరాల ప్రకారం వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి చెందినట్లు శిశువు తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. అయితే రామారెడ్డి మండలం రెడ్డి పేట గ్రామానికి చెందిన ఒగ్గు గంగా జమున అనే గర్భిణి ఈనెల 19న కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు గర్భిణీ బీపీ లెవెల్స్ ఎక్కువగా ఉండటంతో ఆపరేషన్ ఉదయం చేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈనెల 19న ఉదయం 6 గంటల 30 నిమిషాల సమయంలో గంగ జమున అనే గర్భిణిని ఆపరేషన్ నిర్వహించారు. దాంతో మగ శిశువును జమున జన్మనిచ్చింది. అయితే బాలుడు బరువు తక్కువ ఉన్నాడని చిన్నపిల్లల ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ శిశువును పరిశీలించి రెండు గంటలపాటు అబ్జర్వేషన్లో ఉంచారు. అయితే దాని తర్వాత మళ్లీ తిరిగి రెండు రోజులు చిన్నపిల్లల డాక్టర్ పట్టించుకోకపోవడంతో శిశువు ఆరోగ్యం క్షీణించింది దాంతో శిశువు బంధువులు డాక్టర్లను ఎన్నిసార్లు అడిగినా నిర్లక్ష్యంగా వివరించడంతో కుటుంబ సభ్యులు శిశువును ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత పరిశీలించిన డాక్టర్లు శిశువు సుమారు అయిదు నుంచి ఆరు గంటల ముందే చనిపోయాడని తెలిపారు. దాంతో షాక్ అయిన కుటుంబ సభ్యులు ఏం చేయాలో తెలియక తిరిగి మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. తమ శిశువు ఎలా చనిపోయాడని డాక్టర్లను నిలదీశారు. వారి వద్ద నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక శిశువు చనిపోతే కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వ ఆసుపత్రి లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వెంకటేశ్వర్లు ప్రశ్నించగా కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం వల్లనే వారు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లడం వల్లనే శిశువు మృతి చెందాడని డాక్టర్లు సమాధానం ఇచ్చారు.



# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

- ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ డిమాండ్ చేశారు. కామారెడ్డి పట్టణంలోని గురువారం సాయంత్రం జీఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. జీ రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై కాంగ్రెస్ యుద్ధం చేస్తోందని, లోక్ సభలో 100 మందికి పైగా ఎంపీలు దీనిపై కొట్లాడతారని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ పేద ప్రజల సంక్షేమం కోసం కాకుండా ధనవంతుల కోసం పని చేస్తుందని ఆరోపించారు. గాంధీ వాదం పేరు చెబుతూనే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరాగాంధీ హయాంలో పేద ప్రజల కోసం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ పథకాన్ని రూపు మాపేందుకు కుట్ర చేస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న అన్ని గ్రామాల్లో తీర్మానాలు చేస్తామని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కాంగ్రెస్ సాధించిందని ఏఐసీసీ కార్యదర్శి అన్నారు. నాలుగు మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్న విశ్వాసం ఉందన్నారు. అనంతరం పలువురు నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్



గా పోటీ చేసేందుకు దరఖాస్తులను సమర్పించారని చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, మాజీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, టీపీసీసీ జనరల్ సెక్రెటరీలు చంద్రశేఖర్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజేతలను సన్మానించిన జిఎం ఎన్.రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని విజయం సాధించిన కళాకారులను మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ అభినందించారు. గురువారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఇటీవల డబ్ల్యూసీఎల్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని నాగపూర్ కేంద్రంగా జరిగిన కోల్ ఇండియా పోటీల్లో సింగరేణి కళాకారులు పాల్గొన్నారని పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు గెలుచుకున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు. సాంస్కృతిక పోటీల్లో పది జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. సాంస్కృతిక విభాగంలో సభ్యులు జానపద నృత్యంలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. విజయం సాధించిన నీలాల శ్రీనివాస్, కె.ఆర్. సంపత్, యు.సాగర్, ఎం.విజయ్, ఎల్. వినయ్, ఏలూరు శ్రీనివాస్, కె.వెంకటస్వామి, పీ.స్వామి, ఎస్.అనిల్ కుమార్ లను అభినందిస్తు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, యూనియన్ నాయకులు బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డి.జీ.ఎం పర్సనల్ ఆఫీసర్ అశోక్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి, టీం మేనేజర్ కార్తిక్, శాంతిఖని గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీళ్లగిరి వార్త...

2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రామా రెడ్డి మరియు దోమకొండ మండలాల్లోని పలు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గ్రామా ఉప్పల్వాయి,గ్రామా పోస్పాయణపేట,గ్రామా రామారెడ్డి, సోషల్ వెల్ఫేర్ పాఠశాల దోమకొండ మరియు జూనియర్ కళాశాల దోమకొండలో నిర్వహించబడ్డాయి. ఈ సంద ర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రవణ్, ఇర్షాద్, శంకర్, రఫీ మరియు స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయుతమైన అలవాటు అలవర్చుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.



చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో హత్య కేసు ఛేదన..నలుగురు నిందితుల అరెస్ట్

- అక్రమ సంబంధ అనుమానాలతో సతీష్ హత్య వేగంగా దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు. 13-01-2026 తేదీన కోలకాని సతీష్ అనే వ్యక్తి తీవ్ర గాయాలతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో అక్రమ సంబంధాల అనుమానాల నేపథ్యంలో పూర్వ ప్రణాళికతో నిందితులు కలిసి సతీష్‌పై దాడి చేసి హత్య చేసినట్లు తేలింది. ఈ కేసులో ఉమ్మరెడ్డి విష్ణు (41) తిప్పాయపల్లి, ఉమ్మరెడ్డి కృష్ణ ఏ రాజు, పెంట సుదర్శన్ ఏ సురేష్, మ్యాకల వేణు నిందితులుగా గుర్తించారు. నిందితులు అందరూ కలిసి మద్యం సేవించిన అనంతరం కర్రలు మరియు ప్లాస్టిక్ పైపు ఉపయోగించి సతీష్‌ను తీవ్రంగా కొట్టి గాయపరిచి, ప్రమాదం జరిగినట్లు నటిస్తూ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. అయితే చికిత్స పొందుతూ



సతీష్ మృతి చెందాడు. ఘటన అనంతరం పరారైన నిందితులను సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా విశ్లేషణ ద్వారా గుర్తించిన పోలీసులు 22-01-2026న వేములవాడలోని సాయి రక్షా దాబా సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించామని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదం తో మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- సిరిసిల్ల అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉంది కాంగ్రెస్ మాటలే మిగిలాయి
- ప్రతి ఇంటికి బీఆర్ఎస్ అభివృద్ధిడ ప్రతి గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు
- సిరిసిల్ల మున్సిపల్ వార్డు ఇంచార్జిలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గులాబీ జెండానే ఎగరబోతుందని మెజారిటీ వార్డులను గెలవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్, సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికలపై వార్డు ఇంచార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు.సిరిసిల్ల ఒకప్పుడు ఎలా ఉందో, బీఆర్ఎస్ పాలనలో ఇప్పుడు ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని కేటీఆర్ సూచించారు. “మన పని మనమే చెప్పుకోవాలిడ వేరే ఎవరు చెప్పరు” అని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇక స్థానిక ఎన్నికలు ఉండవని, నేరుగా సాధారణ ఎన్నికలే ఉంటాయని పేర్కొంటూ, సిరిసిల్ల మున్సిపాలిటీ గెలవడమే కాదు అన్ని వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకోవాల్సిందే అని స్పష్టంగా చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో గందరగోళం సృష్టిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలనే కుట్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, ఈ అంశం సిరిసిల్ల ప్రజలు, న్యాయవాదులు, మేధావుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. జిల్లాలను ఎత్తివేయడానికి సిద్ధమైన ప్రభుత్వం సెస్‌ను కూడా ఎత్తివేయడంలో ఆశ్చర్యం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనను తుగ్లక్ తరహా నిర్ణయాల పాలనగా అభివర్ణించారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ షాక్‌లో ఉందని, అందుకే కార్పొరేషన్ ఎన్నికలు పెట్టడానికి భయపడుతోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 40 శాతం పైగా సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేళ్ల మీద లెక్కపెట్టే స్థానాలను కూడా గెలవలేదన్నారు.సిరిసిల్ల పట్టణం గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌కు దూరంగా ఉందని, బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత మున్సిపాలిటీపై పూర్తి ఆధిపత్యం సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సింగిల్ డిజిట్ కూడా దాటలేని పరిస్థితిలో ఉన్నాయని అన్నారు.బీఆర్ఎస్ చేసింది ప్రతి ఇంటికి చెప్పాలిడ కాంగ్రెస్ బాకీ కార్డు ప్రతి గడపకు తీసుకెళ్లాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో, వృద్ధులు, మహిళలు, రైతులు, నేతన్నలు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ఎంత బాకీ పెట్టిందో ప్రజలకు వివరించాలని సూచించారు. సంక్రాంతి దాటినా రైతు బంధు రాలేదని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు కూడా దిక్కు లేని పరిస్థితి ఉందని విమర్శించారు. నేతన్నలకు నిజమైన అండగా







నిలిచింది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను నేరుగా తానే పర్యవేక్షిస్తానని ప్రకటించిన కేటీఆర్, ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ ఫీవర్ పట్టుకుందని, సిరిసిల్ల ప్రజలంతా గులాబీ జెండా వైపే ఉన్నారని స్పష్టం చేశారు.సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, ప్రతి వార్డు ఇంచార్జి ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లాలని, అభివృద్ధిని వివరించి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## వార్షిక తనిఖీల్లో బాగంగా ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

- రికార్డుల నిర్వహణ, గ్రేవ్ కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష
- పోలీసు ఉద్యోగం సేవాభావం, బాధ్యతతో కూడినదే.
-జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వార్షిక తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. తదుపరి సర్కిల్ కార్యాలయ రికార్డుల నిర్వహణ, ఆవరణ పరిశుభ్రతను నిశితంగా పరిశీలించిన ఎస్పీ గారు, దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల ప్రగతిని సమీక్షించారు. ఎలాంటి కేసులు పెండింగ్‌లో ఉండకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ.. పోలీసు ఉద్యోగం అనేది కేవలం వృత్తి మాత్రమే కాదని, అది బాధ్యత మరియు సేవా భావంతో కూడుకున్నదని అన్నారు. ప్రతి అధికారి తమ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నిబద్ధతతో పనిచే యాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన చోట టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని తెలిపారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ సందర్శించి కేసుల పురోగతిని సమీక్షిస్తూ ఎస్హెచ్ఓ లకు ఎప్పటికప్పుడు తగిన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులను కోరారు.నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలుపుతూ, సర్కిల్ పరిధిలోని కేడి (ఖణ), సస్పెక్ట్ మరియు రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు చోటుచేసుకునే ప్రాంతాలను “క్రైమ్ హాట్ స్పాట్స్”గా గుర్తించి భద్రతను బలపరచాలని, నేరాల నిరోధానికి మరియు ఛేదనకు సిసి



కెమెరాల వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను “బ్లాక్ స్పాట్స్”గా గుర్తించి, అక్కడ ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు మరియు సూచిక బోర్డులు వంటి ముందస్తు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల నుండి ‘డయల్ 100’ కాల్ అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేలా పోలీస్ స్టేషన్ సిబ్బంది స్పందన వేగాన్ని పెంచాలని, బ్లూకోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు 24×7 గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి కి సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లను తరచూ తనిఖీ చేస్తూ, సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ ప్రజ లకు మరింత సత్వర సేవలు అందించే దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డియస్పి యస్. శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజరెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ

- ఉమ్మడి జిల్లాల ఎన్నికల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిందని ప్రకటించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా క్రీడా చైర్మన్ నర్సా గౌడ్ 8వ వార్డు, నక్కా సుజాత మల్లేశం 12వ వార్డు, శ్రీకాంత్ 46వ వార్డు, దివ్య 14వ వార్డు, సతీష్, కృష్ణ 10వ వార్డు, కోలా శరత్ 9వ వార్డు లు తమ అనుచరులతో జనసేన పార్టీలో చేరారు. పలు వాటిల్లో పోటీ చేయనున్న కౌన్సిలర్ అభ్యర్థులతో చర్చించారు. జనసేన కార్యకర్తలను ఉద్దేశించి కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం, దిశగా గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జాజారీ దినేష్, జీవన్ నాయక్, అరవింద్, మర్కల్ నవీన్, స్వామి, నీరజా విరమహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో 18 లక్షల 71వేల సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో 18 లక్షల 71 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ఇచ్చట చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలకోటి రామస్వామి మరిగడ్డ సర్పంచ్ మనీషా శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు చందుర్తి సర్పంచ్ పులి సత్యం ఆసిరెడ్డిపల్లి బొజ్జ మల్లేశం కట్టలింగంపేట సర్పంచ్ అవేరు రమేష్ బండపల్లి సర్పంచ్ కట్కం మల్లేశం కిష్టంపేట సర్పంచ్ మోకేనపల్లి దేవరాజు ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు మహిళలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.







## మేడారం జాతరకు రోడ్ల నిర్మాణం

రూ. 165 కోట్లతో రహదారుల పటిష్టత
418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం

ములుగు,జనవరి 22 నీలగిరి వార్త:

ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

# రథసప్తమి మహోత్సవానికి జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌కు దేవస్థాన కమిటీ ఆహ్వానం

**నీలగిరి వార్త :మార్కాపురం**

మార్కాపురం జిల్లా పరిధిలోని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో, స్థానికశ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దశమ రథసప్తమి మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్‌ను ఘనంగా ఆహ్వానించారు. రాబోయే రథసప్తమి మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ చేపడుతున్న ఏర్పాట్లను ఆయనకు వివరించారు.ఈ ఆహ్వానాన్ని స్వీకరించిన శ్రీ ఇమ్మడి కాశీనాథ్, రథసప్తమి మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ దేవస్థాన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవస్థాన కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# శ్రీ వివేకానంద విద్యాపీఠంలో రామాయణ పరీక్షలు నిర్వహించిన విశ్వహిందూ పరిషత్

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

విశ్వహిందూ పరిషత్ విద్యా వికాస సేవా సమితి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని శ్రీ వివేకానంద విద్యాపీఠంలో రామాయణ పరీక్షలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ధార్మిక అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ఏర్పాటు చేశారు.రామాయణం మనందరికీ ఆదర్శ గ్రంథమని, అందులోని విలువలు మన జాతి ప్రగతికి ఆధారమని నిర్వాహకులు తెలిపారు. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి రామాయణంలో ఉందని, ఆ విలువలను విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే పెంపొందించాలనే లక్ష్యంతో ఈ రామాయణ పరీక్షలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం జరిగిన పవిత్ర రోజున ఈ పరీక్షలు నిర్వహించడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ మార్కాపురం జిల్లా దుర్గా వాహిని ప్రముఖ్ గోళ్ళ అపర్ణ, పాఠశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, స్కూల్ కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ రామాయణ పరీక్షల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అవగాహనను ప్రదర్శించారు.






# శ్రీ మఠం లో శ్రీ సుజయీంద్ర తీర్థారాధన

## - ఉత్సవం ప్రారంభం

**మంత్రాలయం, జనవరి 22 నీలగిరి వార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనమంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం రోజున శ్రీ సుజయీంద్ర తీర్థారాధన అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శ్రీ సుజయీంద్ర తీర్థ రథోత్సవాన్ని శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఘనంగా ప్రారంభించారు.అనంతరం శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ దివ్య సన్నిధిలో శ్రీ సుజయీంద్ర తీర్థ మూల బృందావనానికి మహా పంచామృతాభిషేకం నిర్వహించారు. ఊంజల మంటపం వద్ద పండితులు ప్రవచనాలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.భక్తి శ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగా శ్రీ సుబుదేంద్ర తీర్థస్వామిజీ తన అనుగ్రహ సందేశంతో భక్తులందరినీ ఆశీర్వదించారు.





# కామారెడ్డి లో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

## - రాష్ట్రంలో సీఎం ప్రభుత్వ పాలన తీరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ఫైర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేస్తున్న సీఎం తీరుపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ఫైర్రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి లా అండ్ ఆర్డర్ లేకుండా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, హన్మంత్ షిండే ధ్వజమెత్తారు. కామారెడ్డి పట్టణంలో సమావేశంలో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి (మాట్లాడే మాటలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేస్తున్నాయని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, హన్మంత్ షిండేలు మండిపడ్డ రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో విలేకరులతో మాట్లాడారు.

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా జరగని విధంగా ప్రజా ప్రభుత్వం పేరుతో అరాచకాలు సృష్టిస్తూ సమాజాన్ని విడదీసే విధంగా సీఎం మాటలు ఉన్నాయన్నారు. ఈనెల 18న ఖమ్మంలో టీడీపీని కేసీఆర్ లేకుండా చేశాడని, రాష్ట్రం మొత్తంలో బీఆర్ఎస్ పార్టీ గద్దెలను కూల్చాలని మాట్లాడడం చూస్తే సీఎం ఎంత అసహనంతో ఉన్నాడో అర్థం అవుతుందన్నారు. బీఆర్ఎస్‌పై మాట్లాడే అర్హత సీఎంకు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన గొప్ప పోరాట యోధుడు, రాష్ట్ర మొదటి సీఎం కేసీఆర్ మీద రెండేళ్లుగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు ప్రజాపాలన ప్రభుత్వమని చెప్తూ ప్రజా వ్యతిరేక పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ఖబడ్దార్.. ఇకనైనా ఈ మాటలు మానుకో గంప గోవర్ధన్ హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై చిన్నచిన్న విషయాలకే కేసులు పెడుతున్నారని, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెట్టి జైలుకు పంపిస్తూ రాష్ట్రంలో భయానక పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. తాను సీఎం అని ఏది చెప్తే అది నడుస్తుందని, ప్రతిపక్షం ఉండొద్దని.. బీఆర్ఎస్ ఉండొద్దని సీఎం అనుకుంటు న్నాడన్నారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యే చేసి ఇవాళ ఏ పార్టీలో ఉన్నావో ఆలోచిం చుకోవాలని సూచించారు. నాడు ఎన్టీఆర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పార్టీ పెట్టాడని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ఆధిపత్యాన్ని కూల్చారని గుర్తు చేశారు. ఇవాళ టీడీపీ గురించి ఏం మాట్లాడుతున్నావని నిలదీశారు. కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి టిడిపి గిరించి మొసలి కన్నీరు కారుస్తున్నారని దుయ్యబట్టారు.ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి దృష్టి మళ్లించేందుకు సీఎం ప్రయత్నిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పేర్కొన్నారు. దేశంలోనే నంబర్1 రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన నేత కేసీఆర్ అని, కేసీఆర్ అంటే తెలంగాణ చరిత్రలో నిలిచే వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని మాటలు అంటే ఊరుకోమని హెచ్చరించారు. ప్రజలకు సుపరిపాలన కోసం జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని, రెండేళ్లలో జిల్లాకు ఒక్క రూపాయి అయినా ఖర్చు చేశారా అని ప్రశ్నించారు. షబ్బీర్ అలీకి కామారెడ్డి అభివృద్ధి ఇవాళ గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. నాటి సీఎం జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు చేస్తే నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, 330 పడకల ఆస్పత్రి వస్తుందని, రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందుతుందని కేసీఆర్ ఆలోచించారన్నారు. సీఎం తన భాష మార్చుకోవాలని సూచించారు. వెంటనే సీఎంపై కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని, డీజీపీ, ఎస్పీలను కోరుతున్నామన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలు గల్లీ రౌడీలా ఉన్నాయని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావును దుర్భాశలాడుతున్నారన్నారు. తొమ్మిదిన్నరేళ్లు దేశంలో ప్రజలు మెచ్చుకునేలా కేసీఆర్ పాలన సాగిందన్నారు. రాష్ట్ర పరువు తీసేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం ముందుకు సాగేలా పాలన ఉండాలని, ఇలాంటి మాటలు పునరావృతం అయితే బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.టీడీపీని తుడిచి పెట్టిందే రేవంత్ రెడ్డిఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయి టీడీపీకి మచ్చ తెచ్చారని, తెలంగాణలో టీడీపీని తుడిచి పెట్టేలా చేసింది రేవంత్ రెడ్డేనని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. సీఎం మాటలను ప్రజాస్వామ్య వాదులు ఖండిస్తున్నారని, ఆయన హోదాను దిగజార్చేలా మాటలు ఉన్నాయ న్నారు. ఆరు గ్యారెంటీలు మర్చిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ తిట్టడానికే రెండేళ్లు గడిచిపోయిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక పోతున్నారన్నారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన సీఎంకు విలువలు లేవా.. మీ స్థాయి ఇదేనా.. అని ప్రశ్నించారు. అసెంబ్లీలో కేటీఆర్, హరీష్ రావులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని సీఎం కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఏనాడైనా బీఆర్ఎస్ వస్తుందని ఊహించారా.. తెలంగాణ వస్తుందని పసిగట్టారా అని ప్రశ్నించారు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్.. కేసీఆర్ అని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో నుంచి కేసీఆర్ ను తొలగించలేరన్నారు. టీడీపీని బొందపెట్టి కాంగ్రెస్‌లోకి వచ్చారని, మళ్లీ జీవితంలో కాంగ్రెస్‌కు ఓటేయకుండా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సిట్ పేరుతో పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైందని, ఏడాదికి రూ.20 వేల కోట్లు ఎటు పోయాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గద్దెలను ముట్టి చూడాలని, సీఎం ఎక్కడ తిరుగుతాడో చూస్తామన్నారు. ప్రజలు మంచి అవకాశం ఇచ్చారు. అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎంకు సూచించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రేవంత్ రెడ్డి ఉంటే బ్రిటిష్ పాలన బాగుండే అనే వాడేమోనని అనుమానం వ్యక్తం చేశారు.

# ప్రజలే ప్రభువులు - మంత్రి డాక్టర్ వివేక్

## - ఎవ్వరైనా సరే ఉపేక్షించేది లేదు అంటున్న మంత్రి వివేక్ వెంకటస్వామి..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం అంటే రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా నిలుస్తుంది. అందుకు చెన్నూర్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంలో మారిన రాజకీయ సమీకరణలు, కపటంతో నిండిన రాజకీయ కుట్రల క్రీడలో గ్రామీణ స్థాయి కార్యకర్త నుంచి అత్యంత గొప్ప కీర్తి పొంది రికార్డు సృష్టించిన నియోజకవర్గం ఆది నాయకుల వరకు అత్యధికులు బాధితులు, బలి మేకలు కావడంతో ఈ ప్రాంతం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అభిమానంతో నిండిన త్యాగం మొదలు ప్రచార ఏజెన్సీ ముసుగులో అధికారం, ఆస్తులు లక్ష్యంగా జరిగే అరాచకాలకు నిలయం చెన్నూరు నియోజకవర్గం అంటే అతిశయోక్తి కాదు. పాలకులు మారితే తమ బ్రతుకులు మారుతాయని ఎత్తుకున్న పాలకులను నేలకు ఎత్తేసి కొట్టిన విరోచితమైన చరిత్ర కలిగి భూదేవికి ఉన్నంత ఓపికతో ఉండే అత్యంత సామాన్య ప్రజలు పల్లెల నుంచి పట్టణాల వరకు ఇక్కడ సాక్షాత్కరిస్తారు. అధికారం పొందిన పాలకులకు ప్రజలకు మధ్య అంతే మేమే అంటూ గడిచిన రెండు దశాబ్దాలుగా రాజకీయ నాయకులను కీలు బొమ్మలుగా మార్చుతూ మావోయిస్ట్ సానుభూతి పరులం అంటూ తమ ఉనికి చాటుకునే వ్యక్తులే బెల్ట్ లో రాక్షస రాజకీయం చేయటం ఆనవాయితీగా వస్తుంది. ఆలాంటి వారి కాల్లా చెప్పుల్లో కాలు పెట్టిన బాధ్యతగల వృత్తి చెప్పటిన మరికొందరు నిర్లజ్జగా నిత్యం వ్యక్తుల రహస్య వీడియోలు, బాధతో, అవేదనతో, ఆవేశంతో కూడిన సంభాషణలను అధికారంలో ఉన్న అధినాయకులకు, అధికారులు వారి సంహితులకు అనవసరమైన సంభాషణల సమచారం చేరవేస్తు కాలం గడుపుతున్న వ్యక్తులకు బెల్లంపల్లి, చెన్నూరు కేర్ ఆఫ్ సెంటర్. ఇతరుల జీవితాలను కొల్లగొడుతూ తమ ఉన్నతి కోసం సెటిల్మెంట్స్ తో సో కాల్డ్ మేధావులుగా చెలామణి అవుతున్న వారే రాజకీయ నాయకులకు, అధికారులకు సమీప వ్యక్తులుగా ఉండటం ఇక్కడి ప్రజలకు, అధికారులకు, పాలకులకు దశాబ్దాల శాపం. ఉద్యోగులు, అధికారుల పోస్టింగ్, ఉపాధి అవకాశాలు, పంచాయతీలు, ఫైరవీలు, ఇలా ప్రతి దాంట్లో సిండికేట్ అయిన ముఠా బృందాలు అన్నింటిలో ఇమిడిపోతూ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు అనంతరం బాల్క సుమన్ ల అధికార సేవలను ఖద్దర్ చొక్కాలు లేకుండా అనధికారికంగా వాడుకుంది తేటతెల్లం. ముసుగు ధరించిన అదే దుర్మార్గపు ముఠా వ్యవస్థ పార్టీలు, సంఘాలు, వృత్తులు పేరుతో ఎవ్వరికి అనుమానం లేకుండా అధికారికంగా వ్యవస్థీకృత నేరాలతో నేడు మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ ల మేలు కోరుతున్నట్లు చెప్పుకోవడం అందు కోసం ప్రత్యేక వ్యక్తులను ఏర్పాటు చేసుకోవడం కనిపిస్తుంది. అత్యంత నిరుపేదరికం నుండి తిరుగులేని నేతలుగా ఎదిగిన మాజీ ఎమ్మెల్యేలు ఓదెలు, సుమన్ ల ఓటమి కారణాలు రాజకీయ రణరంగంలో అందరికీ గొప్ప పాఠాలు నేర్పుతాయి. ఉంటుందో ఉడుతుందో తెలియని ఐదు ఏళ్ల అధికారంలో అనవసరమైన అహంకారం, దర్పం, ఓటు వేసి గెలిపించిన ప్రజలంటే నిర్లక్ష్యం వహించడం నిండా ముంచుతుంది అనేది నల్ల నేల చరిత్ర చెబుతున్న సత్యం, నిత్యం చెప్పే గొప్ప పాఠం. కోల్ బెల్ట్ లో కొందరు ఏర్పాటు చేసిన దుర్మార్గపు వ్యవస్థలో నలిగిపోతు పిడికెడంత ఆత్మగౌరవం కోసం 2023లో మంత్రి వివేక్ వెంకటస్వామికి ఊహించని మెజారిటీ అందించి వివేక్ రాజకీయ జీవితంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది ప్రజలు మాత్రమే అనేది స్పష్టం. తను ఎంపీగా పోటీ చేయాలని భీష్మించుకుని నిర్ణయించుకున్న మంత్రి వివేక్ రాజకీయ ప్రయాణంలో తను ఎమ్మెల్యేగా పోటీ చేయాలని కోరుకుంది తమ కోరికను నెరవేర్చుకుంది ప్రజలే. న్యాయ నిర్ణేతలైన ప్రజల నిర్ణయం మేరకు చెన్నూరు బరిలో నిలిచి విజయ దంకా మోగించారు వివేక్. మరోవైపు అప్పులు



చేసి ఆస్తులు అమ్ముకొని కోట్లాది రూపాయలు గుమ్మరించి ఓట్లు కొనుగోలు చేసుకోవచ్చు అని భావించిన నాయకుల లెక్కలను తారుమారు చేసింది చెన్నూర్ ప్రజానీకం. కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గెలుపు కోసం నేనే పని చేశాను అంటూ వివేక్ పై కొందరు ఆరోపణలు చేయడం లేదా అలగటం వంటి చిలిపి చేష్టలకి నడుం బిగించుతున్న అవకాశవాదులు గ్రామ పంచాయతీ, మున్సిపల్, రెవెన్యూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఖద్దర్ చొక్కాలు ధరించి కాగితాల పనులతో దశాబ్దాల కాలంగా కాలం వెళ్లదీస్తున్న కొందరు చోటబడా నాయకుల ఆదాయం, వృతి, ఉపాధి కేవలం అధికారంలో ఉండే నాయకులను ప్రసన్నం చేసుకొని అవినీతికి పాల్పడటం తప్ప మరో పని లేదు అనేది ప్రతిపక్ష పార్టీల ప్రధాన ఆరోపణ. అంపశయ్య మీద ఉన్న మావోయిస్ట్ ఉద్యమాన్ని మానవీయ కోణంలో చూసి మనుషులంటే బ్రతికి సాధించాలని చచ్చి పోతూ కాదు అంటూ లొంగిపోయిన మావోయిస్టులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో పునాది రాళ్ళుగా మారిన మంత్రి పై రాజకీయ అవకాశాల కోసం కొందరు మాజీ మావోయిస్ట్ మాస్టర్ మైండ్స్ చేసే తప్పుడు ప్రచారం ఏ మాత్రం నష్టం కలిగిస్తుందో వేచి చూడాల్సిందే. కొందరి కనుసన్నల్లో నడిచే ఇసుక మాఫియా, భూ మాఫియా, మావోయిస్ట్ నేపథ్యం, మావోయిస్ట్ కరపత్రాలు ప్రచారం చేస్తు దశాబ్దాలుగా నాయకులతో రహస్య ఒపందాలు చేసుకోవడం, కాంట్రాక్ట్ పనులు పొందటం, సెటిల్మెంట్స్, అక్రమ ఫంక్షన్ హాల్స్, అవినీతి, అక్రమాల క్యాన్సర్ కణాలను మంత్రి డాక్టర్ వివేక్ వైద్యం చేస్తూ తొలగించడంతో ఇప్పుడు వివేక్ వెంకటస్వామి పై సొంతవారే కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం కనిపిస్తుందని అంటున్న వారు లేకపోలేదు. కోటపల్లి మారుమూల ప్రాంతాల్లో ఇసుక మాఫియా నుండి ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజనులకు అన్యాయం జరగకుండా గ్రామీణ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఉద్యోగులు, అధికారుల విధులకు ఆటంకాలు కలిగిస్తే ఎవరైనా సరే చివరికి సొంత పార్టీ వారైనా సరే ఉపేక్షించేది లేదని అవినీతి అక్రమాలకు పాల్పడే వారికి కొంతకాలంగా స్లో పాయిజన్ ఇంజెక్షన్లు ఇస్తున్నారు మంత్రి వివేక్. ఉద్యోగులు, అధికారులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో పని చేయాలని, ప్రజలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోలీస్ స్టేషన్లు పంచాయతీలు ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేపిస్తామని అందినకాడికి దండుకుంటున్న ముఠా పై ప్రత్యేక దృష్టి పెట్టడం కనిపిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఏమి జరుగుతుందో ఎప్పటికప్పుడు బలమైన కార్యకర్తల నుండి తెలుసుకుంటూ ఉమ్మడి జిల్లా ప్రజల హృదయాలను గెలుచుకున్న రాజకీయ పండితులు మాజీ ఎమ్మెల్స్ పురాణం సతీష్ కుమార్ లాంటి నేతలు అండగా నిలబడి ఉన్న నేపథ్యంలో కొందరి బ్లాక్ మెయిల్ రాజకీయాల గిల్లికజ్జాలు గడ్డం వివేక్ వెంకటస్వామికి అసలు సమస్యే కాదు కదా అని అంటున్నారు బాధ్యతతో ఓటు వేసిన ప్రజలు.

# నూతన జామియా మసీదు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి..

**మంత్రాలయం, జనవరి 22 నీలగిరి వార్త**



మంత్రాలయం మండల పరిధిలో తుంగభద్ర గ్రామం నందు నూతనంగా నిర్మించిన జామియా మసీదు ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మసీదు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నాటక రాష్ట్రం మల్ ఖేడ్ దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షాహ ముస్తాఫా ఖాద్రి హాజర్రై,ప్రత్యేకంగా చేపట్టిన ఫాతేహ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మత సామరస్యానికి అతీతంగా చేపట్టిన మసీదు నిర్మాణానికి తమ తమ వంతుగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మసీదు అభివృద్ధికి తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.మురళీ మోహన్ రెడ్డి,యువ నేతలు ధశరథ రెడ్డి, సూరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ-నారి విధానంపై మహిళలకు శిక్షణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : మహిళలంతా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో వృత్తి నైపుణ్యత, స్థిరమైన జీవనోపాధి కల్పించుకోవటానికి అవసరమైన రుణ సదుపాయం కల్పించుట వంటి అంశాలపై ఈ నారీలకు శిక్షణా కార్యక్రమాన్ని కొవ్వూరు మండల సమాఖ్య కార్యాలయంలో చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎం కే బి నిర్మల కుమారి ఆధ్వర్యంలో జరిగింది డిఆర్డి ఏపీడి సెర్ప్ కె సత్యం నాయుడు, డీపీఎం ఫైనాన్స్ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ఈనారి శిక్షణ అందిస్తున్నామని గ్రామాల్లో పతి పది సంఘాలకు ఒక మహిళ ప్రతినిధిని ఎంపిక చేసి ఈనారిగా పిలుస్తామని వీరికి నాలుగు రోజుల శిక్షణ ఇచ్చి ఇస్తామని వారు సంఘాలలో బ్యాంక్ లింకేజి స్త్రీనిధి, ఉన్నంత,ప్రభుత్వ పథకాలకు సంబంధించి మహిళా లావాదేవులు ఈనారీలు పరిశీలించడం ప్రధాన కర్తవ్యం అని తెలిపారు ఏపీఎం నిర్మల కుమారి మాట్లాడుతూ .సి.ఆర్.పి, వి.ఓ.ఏ లకు ఈ నారీలకు మూడవ శిక్షణ ఇస్తున్నామని మొదటిరోజు కుమార దేవం కస్టమ్ నుండి 68 మందికి రెండో రోజు ఐ పంగిడి కస్టమ్ నుండి60 మందికి మూడో రోజు దొమ్మేరుకస్టమ్ నుండి 64 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని మరో మూడు రోజులు పాటు



శిక్షణ ఇస్తామని తెలిపారు శిక్షణ తో పాటు మహిళా సంఘాలకు మన డబ్బులు..మన లెక్కలు అనే యాప్ ద్వారా మహిళలు తమ ఆర్థిక లావాదేవీలు పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సంఘం లోని 10 వ తరగతి చదువుకున్న మహిళలకు ఈ-నారి శిక్షణ ఇచ్చి మహిళా సంఘాల లావాదేవీలను చూసేందుకు 10 గ్రూపులకు ఓ ఈ-నారీ ని నియమించి వారికి నాలుగురోజుల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఈనారీలు పాల్గొన్నారు

# మరిన్ని ఉన్నంత పదవులు పొందాలి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా జొన్న బాలకృష్ణ ఎన్నికైన సందర్భంగా కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు జొన్న బాలకృష్ణని అభినందించి, సాలువాతో సత్కరించారు. బాలకృష్ణకు పలువురు టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ జొన్న బాలకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని బీసీ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠ మణి రామకృష్ణ మద్దిపట్ల శివరామకృష్ణ సూరపనేని సూర్య భాస్కర్ రావు చిన్ని సూర్యదేవర రంజిత్ ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్ల హరిబాబు కొవ్వూరు మండల టిడిపిపార్టీ అధ్యక్షులు బేతిన నారాయణ తాళ్లపూడి మండలటీడీపీ పార్టీ అధ్యక్షులు సిద్దిన దుర్గారావు కరుటూరి సతీష్ టౌన్ అధ్యక్షులు అర్జిల్లీ రామకృష్ణ ఒరిగేటి కాంతరాజు కొక్కిరిపాటీ శ్రీహరి కూటమినాయకులు పాల్గొన్నారు.



# గోష్పాద క్షేత్రానికి సందర్శించిన ఆటోవాలా సినిమా యూనిట్ సభ్యులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : త్వరలో తెరకెక్కబోయే ఆటో వాలా సినిమా యూనిట్ గురువారం కొవ్వూరు పట్టణంలోని గోష్పాద క్షేత్రానికి విచ్చేశారు. ఆర్కే మూవీస్ కీర్తన ప్రొడక్షన్స్ సమర్పణలో సముద్రుడు సినిమా హీరో రమాకాంత్ హీరో గా ఢీ ఫేమ్ అక్షాఖన్ మరియు నూతన నటి ఏక్తా శ్రీ హీరోయిన్లు గా తాడేపల్లి గూడెం, రాజమండ్రి , ఏలూరు పరిసర ప్రాంతాలలో ఆటోవాలా అనే సినిమా మార్చి నెల మొదటి వారం లో షూటింగ్ జరుపుకోనుంది. ఈ సందర్భంగా ఆటోవాలా సినిమా హీరో రమాకాంత్ మాట్లాడుతూ సమాజంలో స్వయం శక్తితో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించే ఆటో డ్రైవర్ ప్రస్తుత పరిస్థితుల్లో ఫ్రీ బస్ కి ఆటో డ్రైవరుల మధ్య జరిగే ఈ ఎంటర్టైనింగ్ కథ ఉంటుందని, ఈ సినిమా లో నూతన నటీ, నటుల కు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గురువారం కొవ్వూరు పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ చిత్రం ద్వారా తెలుగు , కన్నడ సినిమాలకు రైటర్ గా పనిచేసిన మార్కండేయ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. డి ఓ పి వాసు, ఎడిటర్ నందమూరి హరి. సంగీతం సుభాష్ ఆనంద్. పనిచేస్తున్నారని తెలి




పారు. కొవ్వూరు గోష్పద క్షేత్రానికి విచ్చేసిన హీరో రమాకాంత్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు కొండపల్లి రత్న సాయి గౌరవంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోడ పాటి ముత్యాలరావు పట్టణంలోని పలు వురు పాల్గొన్నారు.

# బీజేపీని మరింత బలోపేతం చేయడానికి పనిచేస్తా సుమన్ బాబు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



రాజమండ్రి బీజేపీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఎస్సీ మోర్చా గోదావరి జోన్ 2 ఇంచార్జ్ సుమన్ బాబు అన్నారురాష్ట్ర ఎస్సీ మోర్చా గోదావరి జోన్ 2 ఇంచార్జా దున్న సుమన్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతాల సురేష్ నియమాక ఉత్తర్వులు జారీచేసారు. ఈ సందర్భంగా సుమన్ బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పణతల సురేష్ గారికి , ఇతర బీజేపీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. "పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు. పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతీ కార్యక్రమంలో దళితులను భాగస్వాములుగా చేసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా కృషిచేస్తానని తెలిపారు.

# మార్కాపురంలో రిపబ్లిక్ డే ఏర్పాట్లపై కలెక్టర్ రాజాబాబు ప్రత్యేక దృష్టి

**నీలగిరి వార్త:మార్కాపురం జిల్లా**

రిపోర్టర్:తిప్పనబోయిన మల్లికార్జున.
మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. రిపబ్లిక్ డే పెరేడ్‌కు సంబంధించి ఎస్వీకెపి కళాశాల మైదానంలో చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జాయింట్ కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మైదానంలో నిర్మిస్తున్న ప్రధాన వేదిక, పరేడ్ మార్గం, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, జాతీయ జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పెరేడ్‌లో పాల్గొనే విభాగాల సంఖ్య, పాల్గొనే విద్యార్థులు, పోలీస్ బృందాలు, హోం గార్డులు తదితరుల సంఖ్యపై అధికారులతో చర్చించారు. అలాగే రిపబ్లిక్ డే సందర్భంగా ప్రదర్శించనున్న శకటాల సంఖ్య, వాటి ఇతివృత్తాలు, ప్రజలకు సందేశం అందే విధంగా ప్రదర్శనలు ఉండాలంటూ సూచనలు చేశారు. ప్రజలు, అతిథులు, అధికారులు ఎలాంటి అసౌకర్యం లేకుండా వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన తాగునీరు, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి మౌలిక వసతులపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాజాబాబు సూచించారు.





# ఆదోని జిల్లా సాధనకై 24న జరిగే బంద్ ను జయప్రదం చేయండి

- మాధవరం గ్రామంలో జరిగే ధర్నా కార్యక్రమం కు పెద్ద ఎత్తున తరలి రావాలి...

- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి..

**మంత్రాలయం, జనవరి 22 నీలగిరి వార్త**



మంత్రాలయం:ఆదోని జిల్లా సాధనకై 24 వ తేదిన 5 నియోజకవర్గాల్లో జరిగే బంద్ కార్యక్రమం ను జయప్రదం చేయాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 వ తేదిన మంత్రాలయం మండలం లోని మాధవరం గ్రామంలో జరిగే ధర్నా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు. ఆదోని జిల్లా సాధనకై ఎంత వరకైన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# చిన్న పాటి ప్రమాదం నెపంతో ఆటో డ్రైవర్ పై అమానుష దాడి

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

రిపోర్టర్ :తిప్పన బోయిన మల్లికార్జున.
ఈ నెల 16వ తేదీ సాయంత్రం మార్కాపురం జిల్లా పామూరు మండలం బోట్లగుండూరు గ్రామంలో మానవత్వాన్ని కలిచివేసే ఘటన చోటుచేసుకుంది. రజక కులానికి చెందిన 'చీమల దీన్నే మహర్షి' అనే ఆటో డ్రైవర్ నిమ్మకాయల లోడుతో వెళ్తుండగా, ఆటోలోని బస్తా రోడ్డుపై వెళుతున్న మోటారు సైకిల్‌ను తాకడంతో చిన్నపాటి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మోటారు సైకిల్‌పై ఉన్నవారికి పెద్దగా గాయాలు తగలకపోయినా, మహర్షిని గ్రామంలోని అగ్రవర్గాలకు చెందిన కొందరు వ్యక్తులు స్తంభానికి కట్టి అమానుషంగా కొట్టినట్లు సమాచారం. ఈ దాడిలో మహర్షికి తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి స్పందించి ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చిన్నపాటి ప్రమాదాన్ని కారణంగా చేసుకుని కుల వివక్షతో ఇటువంటి అతి ఘోరమైన హింసకు పాల్పడటం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీస్ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.





# కలెక్టరేట్‌లో నిర్మాణ పనుల పరిశీలన: గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశం

**నీలగిరి వార్త :మార్కాపురం జిల్లా**

జిల్లా కలెక్టరేట్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఈ నెలాఖరులోపు అన్ని నిర్మాణ పనులు పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఆలస్యం లేకుండా వేగవంతంగా పనులు జరగాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఇప్పటివరకు జరిగిన పనులు, మిగిలిన పనుల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. కలెక్టరేట్‌ను ప్రజలకు మరింత సౌకర్యవంతంగా రూపొందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.




# త్రాగునీటి సరఫరా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

- అత్యవసర సేవలు, సాక్ష్యాలు, సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1916 కు కాల్ చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తాగునీటి సరఫరా - వేసవి కార్యాచరణ ప్రణాళిక, కంపోస్ట్ షెడ్ వాడకం జు+టా, నర్సరీ, తోటల పెంపకం మరియు జి పి ఆస్తుల నిర్వహణ, ఇందిరమ్మ ఇల్లు, పారిశుధ్యం, పన్ను వసూలు, సిసి ఛార్జీల చెల్లింపు ట్రాక్టర్ ఈఎంఐ చెల్లింపు తదితర ఎజెండా అంశాల పై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ాజ ాదీ , ాజు వీదీ, జుజులు/ ఐజులు వీదీలు, ఐ=ఐా, జజుూ్గా, ఐూా,ాణ హౌసింగ్, ఐూూూపీణుూాలు, వీూూాలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఎజెండా అంశాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే వేసవి ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్నారు. మండలాలలో ఈ నెలాఖరు లోపల మండల అధికారులు, సర్పంచ్ లతో సమావేశం జరుపుకొని తేది:01-02-2026 నుండి తేది:20-02-2026 వరకు వివిధ గ్రామాల వారీగా స్పెషల్ డ్రైవ్ ఆక్షన్ ప్లాన్ తయారు చేసుకొవాలనీ గ్రామంలో వార్డుల వారీగా బోర్లు, హాండ్ పంప్ లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు పైప్ లైన్ లు పూర్తీ స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పని చేయని మోటార్లు, పైప్ లైన్ లీకేజిలు, బ్రేక్ డౌన్ లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేయాలని , త్రాగు నీటి ట్యాంక్ లను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అద్దె బోర్లు, ప్రత్యామ్నాయంగా నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని అన్నారు. త్రాగు నీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల లో మద్నూర్ 75 శాతం పూర్తి చేసుకుందని, జిల్లాలో మొదటి స్థానం లో ఉందని, మిగతా 25 శాతం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. డి ఆర్ డి ఓ ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి ప్లాంటేషన్, తదితర వాటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మదన్ మోహన్ (లోకల్ బాడీ), ఆర్.డబ్లు.ఎస్. ఎస్.ఇ. రాజేందర్ కుమార్, జడ్.పి. సి.ఇ.ఓ. చందన్ నాయక్, ఆర్.డబ్లు.ఎస్. ఇ.ఇ. లు, తదితరులు పాల్గొన్నారు.